News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :231 | ఖమ్మం | బుధవారం అక్టోబర్ 1, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# 5వ తేదీ నాటికి అభ్యర్థుల పేర్లు పంపండి



- ఒక్కో జడ్పీటీసీ స్థానానికి ముగ్గుర్ని ప్రతిపాదించాలి
- మంత్రులు, డీసీసీ అధ్యక్షులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచన

స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పీటీసీ స్థానాలకు అభ్యర్థుల పేర్ల జాబితాలను అక్టోబరు 5వ తేదీ నాటికి పీసీసీకి పంపాలని మంత్రులు, జిల్లా కాంగ్రెస్ కమిటీ(డీసీసీ) అధ్యక్షులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. అన్ని జిల్లాల్లో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నాయకులతో సంప్రదించి ప్రతి జడ్పీటీసీ స్థానానికి ముగ్గురు బలమైన.. అర్హులైన అభ్యర్థులను గుర్తించాలని స్పష్టం చేశారు. మంగళవారం సాయంత్రం జూమ్ ద్వారా సీఎం మాట్లాడారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ఏఐసీసీ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. రేవంత్ మాట్లాడుతూ అన్ని రకాలుగా పరిశీలించి గెలిచే అవకాశాలున్న అభ్యర్థులను 6, 7 తేదీల్లో పీసీసీ ఎంపిక చేస్తుందని వివరించారు. ఎక్కడా చిన్న పొరపాటు కూడా చేయవద్దని, గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మంత్రులకు సీఎం సూచించినట్లు సమాచారం. ఇప్పటి నుంచే ప్రచారంపై నేతలంతా దృష్టిపెట్టాలని ఆయన చెప్పినట్లు నేతలు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని రేవంత్‌రెడ్డి సూచించారని పార్టీవర్గాలు వెల్లడించాయి.

వివరాలు 2లో..



# ముఖ్యమంత్రిని కలిసిన క్రికెటర్ తిలక్ వర్మ..

## రేవంత్ రెడ్డికి క్రికెట్ బ్యాట్ బహూకరణ

- జూబ్లీహిల్స్‌లోని రేవంత్ రెడ్డి నివాసంలో కలిసిన క్రికెటర్
- తిలక్ వర్మను అభినందించి, సన్మానించిన ముఖ్యమంత్రి
- క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి సీఎంను కలిసిన తిలక్ వర్మ

ఆసియా కప్ ఫైనల్‌లో రాణించిన తెలుగు యువ క్రికెటర్ తిలక్ వర్మ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తిలక్ వర్మను రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించి, సత్కరించారు. ఈ సందర్భంగా తిలక్ వర్మ...

వివరాలు 2లో..

# బీఆర్ఎస్ ఎగ్గొట్టిన హామీలతో కేసీఆర్ బాకీ కార్డు రిలీజ్



- బీఆర్ఎస్ ఎగ్గొట్టిన హామీలతో విడుదల చేసిన మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొన్నం, అడ్లూరి
- డబుల్ ఇండ్లు, నిరుద్యోగ భృతి వంటివి ఏమైనవని ప్రశ్న
- డబుల్ ఇండ్లు, నిరుద్యోగ భృతి ఏమైనయ్?
- రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చారు
- పదేండ్లలో 8 లక్షల కోట్ల అప్పులు చేశారని ఫైర్
- ప్రజలను బీఆర్ఎస్ మోసం చేసింది: మంత్రి వివేక్ వెంకటస్వామి

గత బీఆర్ఎస్?ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చి అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి మండిపడ్డారు. మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణను అప్పుల కుప్పగా మార్చారని, పదేండ్లలో రూ. 8 లక్షల కోట్ల అప్పులు చేశారని ఫైర్ అయ్యారు. మంగళవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం బోరబండలో జరిగిన కాంగ్రెస్

వివరాలు 2లో..



# తాగి వాహనాలు నడిపేటోళ్లూ టెర్రరిస్టులే

## వాళ్లు సూసైడ్ బాంబర్లు !

### డ్రంకన్ డ్రైవ్‌పై కొరడా ఝుళిపిస్తం

- ఆడ పిల్లల జోలికొస్తే చుక్కలు చూపిస్త
- బెట్టింగ్ యాప్స్ పై కఠిన చర్యలు
- సోషల్ మీడియాలో రెచ్చిపోతే ఊరుకోం
- మల్టీలెవల్ మార్కెటింగ్ పై నజర్ పెడ్తం
- హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్

సైబర్ నేరాలపై అవగాహన, అప్రమత్తత కొరవడటంతో చాలామంది నష్టపోతున్నారని హైదరాబాద్ సీపీ సజ్జనార్ అన్నారు. నగర నూతన సీపీగా ఆయన ఈరోజు బాధ్యతలు చేపట్టారు. అనంతరం

# రాబోయే 3 నెలల్లోనూ విస్తారంగా వర్షాలు

నైరుతి రుతుపవనాల ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో జూన్ నుంచి సెప్టెంబరు వరకు విస్తారంగా వర్షాలు కురిశాయి. ఈ ఏడాది పోస్ట్ మాన్‌సూన్ (అక్టోబరు నుంచి డిసెంబరు వరకు) సీజన్‌లోనూ సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశముందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) అంచనా వేసింది.

వివరాలు 2లో..



# ఫిలిప్పీన్స్‌ను వణికించిన మూడు వరుస భూకంపాలు..

## కుప్పకూలిన ప్రార్థనామందిరం



- రిక్టర్ స్కేలుపై 6.9, 7.0, 7.0గా నమోదు
- వెల్లడించిన అమెరికా జియాలాజికల్ సర్వే
- సముద్రంలో అలజడులు ఉండవచ్చని తీర ప్రాంతాల ప్రజలకు హెచ్చరిక

ఫిలిప్పీన్స్‌లో వరుస భూకంపాలు సంభవించాయి. నిమిషాల వ్యవధిలో రిక్టర్ స్కేలుపై 6.9, 7.0, 7.0 తీవ్రతతో మూడు బలమైన భూకంపాలు సంభవించినట్లు అమెరికా జియాలాజికల్ సర్వే తెలిపింది. ఈ నేపథ్యంలో లేటె, సెబు, బిలిరాన్ తీర ప్రాంతాల ప్రజలను అప్రమత్తంగా ఉండాలని, సముద్రంలో అలజడులు సంభవించే అవకాశం ఉందని స్థానిక భూకంప కేంద్రం హెచ్చరించింది. ఈ భూకంపాల వల్ల సంభవించిన ప్రాణ, ఆస్తి నష్టం వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. బంటాయన్ ప్రాంతంలో ఒక ప్రార్థనా మందిరం

వివరాలు 2లో..

# త్వరలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు..

## ఓటు వేయనున్న 3.99 లక్షల మంది ఓటర్లు

- 2,07,382 మంది పురుష ఓటర్లు, 1,91,593 మంది మహిళా ఓటర్లు
- నియోజకవర్గంలో 25 మంది థర్డ్ జెండర్ ఓటర్లు
- జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 95 మంది విదేశీ ఓటర్లు



జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి త్వరలో ఉప ఎన్నికలు జరగనున్నాయి. మంగళవారం ప్రచురించిన తుది ఓటర్ల జాబితా ప్రకారం ఈ నియోజకవర్గంలో 3,99,000 మంది ఓటర్లు

వివరాలు 2లో..

# పాకిస్థాన్‌లోని క్వెట్టాలో భారీ పేలుడు...

## 13మంది మృతి!



- పారామిలిటరీ దళాలపై బాంబు దాడి
- 13 మంది మృతి, 32 మందికి పైగా గాయాలు
- దాడులకు పాల్పడిన వారిని గుర్తించేందుకు గాలింపు

వివరాలు 2లో..

## అమెరికాలో హెచ్-1బీ వీసా దెబ్బ...

# ఇండియాకు కీలక ప్రాజెక్టుల తరలింపు?

- H-1B వీసాలపై ట్రంప్ సర్కార్ కఠిన నిబంధనలు
- భారత్ వైపు చూస్తున్న అమెరికా టెక్ కంపెనీలు
- కీలకమైన, ఉన్నత స్థాయి పనులు ఇండియాకు తరలింపు




అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న కఠినమైన హెచ్-1బీ వీసా నిర్ణయాలు, భారత టెక్ రంగానికి పరోక్షంగా మేలు చేసేలా కనిపిస్తున్నాయి. వీసా నిబంధనలను కఠినతరం చేస్తుండటంతో,

వివరాలు 2లో..

## ఫిలిప్పీన్స్‌ను వణికించిన మూడు వరుస భూకంపాలు..

మొదటి పేజీ తరువాయి

కుప్పకూలిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. ఆ వీడియోలో ప్రజలు భయంతో ఏడుస్తున్నట్లుగా ఉంది.మొదటి భూకంప కేంద్రం బోహెూల్ ప్రావిన్స్‌లోని కాలాపే మున్సిపాలిటీకి తూర్పు-ఆగ్నేయంగా 11 కిలోమీటర్ల దూరంలో ఉన్నట్లు గుర్తించారు. ఈ ప్రాంతంలో దాదాపు 33,000 మంది జనాభా నివసిస్తున్నారు. పసిఫిక్ రింగ్ ఆఫ్ ఫైర్ పరిధిలో ఉండటం వల్ల ఫిలిప్పీన్స్‌లో తరుచుగా భూకంపాలు సంభవిస్తుంటాయి.ఫిలిప్పీన్స్‌లో సంభవించే చాలా భూకంపాలు తక్కువ తీవ్రతతో ఉండటం వల్ల వాటిని ప్రజలు తట్టుకోగలరు. అయితే కొన్నిసార్లు సంభవించే భారీ భూకంపాలు తీవ్ర నష్టాన్ని కలిగిస్తాయి. భూకంపాలు ఎప్పుడు, ఎక్కడ సంభవిస్తాయనే దానిపై కచ్చితమైన సమాచారం అందించే సాంకేతికత ఇంకా అందుబాటులో లేదు.

## పాకిస్థాన్‌లోని క్వెట్టాలో భారీ పేలుడు...

# 13మంది మృతి!

పాకిస్థాన్‌లోని క్వెట్టా నగరంలో భారీ పేలుడు సంభవించింది. బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో పారామి లిటరీ దళాలపై జరిగిన ఈ బాంబు దాడిలో కనీసం 13 మంది మృతి చెందగా, 32 మందికి పైగా గాయపడ్డారు. క్వెట్టాలోని ఫ్రాంటియర్ కోర్ కేంద్ర కార్యాలయం సమీపంలో రద్దీగా ఉండే ప్రాంతంలో ఈ పేలుడు సంభవించింది. పేలుడు జరిగిన వెంటనే కాల్పుల మోత కూడా వినిపించింది.ఈ పేలుడు ధాటికి చుట్టుపక్కల ప్రాంతాల్లోని ఇళ్లు, భవనాల కిటికీల అద్దాలు పగిలిపోయాయి. బలూచిస్థాన్ ఆరోగ్య మంత్రి బఖ్త్ మహమ్మద్ కాకర్ ఈ దాడిని ధృవీకరించారు. ఈ ఘటనలో గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించి, ఆ ప్రాంతంలో అత్యవసర పరిస్థితిని విధించారు. దాడులకు పాల్పడిన వారిని గుర్తించేందుకు భద్రతా బలగాలు గాలింపు చర్యలు చేపట్టాయి.ఈ పేలుడుకు ఇప్పటి వరకు ఏ సంస్థ బాధ్యత వహిస్తూ ప్రకటన చేయలేదు. అయితే, బలూచ్ తిరుగుబాటు గ్రూపులు తరుచూ భద్రతా సిబ్బందిని లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తుంటాయి. ఈ దాడిని బలూచిస్థాన్ ముఖ్యమంత్రి మీర్ సర్ఫరాజ్ ఖండించారు. ఇది ఉగ్రదాడి అని ఆయన అభివర్ణించారు. ఉగ్రవాదులు పిరికి చర్యల ద్వారా దేశం యొక్క సంకల్పాన్ని బలహీనపరచలేరని ఆయన అన్నారు. ప్రజలు, భద్రతా దళాల త్యాగాలు వృధా కానివ్వబోమని ఆయన స్పష్టం చేశారు.

## అమెరికాలో హెచ్-1బీ వీసా దెబ్బ... ఇండియాకు కీలక ప్రాజెక్టుల తరలింపు?

- మొదటి పేజి తరువాయి

అమెరికన్ కంపెనీలు తమ కీలకమైన ప్రాజెక్టులను, ఉన్నత స్థాయి పనులను భారత్‌లోని తమ కార్యాలయాలకు తరలించేందుకు సిద్ధమవుతున్నాయి. ఈ పరిణామం దేశంలోని గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల (జీసీసీ) అభివృద్ధికి మరింత ఊతమిస్తుందని ఆర్థిక నిపుణులు, పారిశ్రామిక వర్గాలు అంచనా వేస్తున్నాయి.ఇటీవల ట్రంప్ సర్కార్ కొత్త H-1B వీసా దరఖాస్తు ఫీజును ప్రస్తుతం ఉన్న 2,000-5,000 డాలర్ల నుంచి ఏకంగా లక్ష డాలర్లకు పెంచింది. దీనికి తోడు, సోమవారం కొందరు యూఎస్ సెనేటర్లు H-1B, L-1 వీసా ప్రోగ్రామ్‌లలోని లోపాలను సరిదిద్దేందుకు ఓ కొత్త బిల్లును కూడా ప్రవేశపెట్టారు. ఈ పరిణామాలతో అమెరికాలో విదేశీ నిపుణులను నియమించుకోవడం కంపెనీలకు మరింత వ్యయభరితంగా, సంక్లిష్టంగా మారింది. దీంతో ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించిన సంస్థలు, భారత్‌లోని తమ జీసీసీలను ఆశ్రయిస్తున్నాయి.ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న జీసీసీలలో సగానికి పైగా, అంటే దాదాపు 1,700 సెంటర్లు ఒక్క భారత్‌లోనే ఉన్నాయి. ఇవి కేవలం టెక్ సపోర్ట్ కేంద్రాలుగా మాత్రమే కాకుండా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), ప్రొడక్ట్ డెవలప్‌మెంట్, సైబర్‌సెక్యూరిటీ, అనలిటిక్స్, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ వంటి అత్యంత కీలకమైన విభాగాల్లోనూ పనిచేస్తున్నాయి.ఈ విషయంపై డెలాయిట్ ఇండియా భాగస్వామి రోహన్ లోబో మాట్లాడుతూ, "ఈ సమయంలో జీసీసీలు చాలా కీలక పాత్ర పోషించనున్నాయి. ఇప్పటికే పలు అమెరికన్ కంపెనీలు తమ వర్క్‌ఫోర్స్ వ్యూహాలను పునఃసమీక్షిస్తున్నాయి. ముఖ్యంగా ఫైనాన్షియల్ సర్వీసులు, టెక్నాలజీ రంగాల్లో ఈ మార్పు స్పష్టంగా కనిపిస్తోంది" అని వివరించారు.అనేక కంపెనీలకు జీసీసీలను ఏర్పాటు చేయడంలో సహాయపడిన ఏఎన్ఎస్ఆర్ వ్యవస్థాపకుడు లలిత్ అహూజా కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. "ఈ మార్పుపై కంపెనీల మధ్య తీవ్రమైన చర్చ జరుగుతోంది. త్వరగా నిర్ణయాలు తీసుకోవాలనే ఆత్రుత కనిపిస్తోంది" అని ఆయన తెలిపారు. నిపుణుల అంచనా ప్రకారం, వీసా నిబంధనలు ఇలాగే కొనసాగితే, అమెరికాలోని వ్యూహాత్మక ఉద్యోగాలు సైతం భారత్‌కు తరలిరావడం ఖాయంగా కనిపిస్తోంది.

## ముఖ్యమంత్రిని కలిసిన క్రికెటర్ తిలక్ వర్మ..

- మొదటి పేజి తరువాయి

సీఎం రేవంత్ రెడ్డికి క్రికెట్ బ్యాట్‌ను బహుమతిగా అందజేశారు.క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి తిలక్ వర్మ ముఖ్యమంత్రిని కలిశారు. ఆసియా కప్-2025 ఫైనల్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై భారత్ విజయంలో తిలక్ వర్మ కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే.

### రేవంత్ రెడ్డిని కలిసిన మంత్రి జూపల్లి కృష్ణారావు

జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, టూరిజం డిపార్టుమెంట్ ఎండీ క్రాంతి ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల సరూర్ నగర్ మైదానంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ కార్యక్రమం గిన్నిస్ వరల్డ్ రికార్డులు సాధించిన నేపథ్యంలో వారు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఆ వేడుకలో అతిపెద్ద బతుకమ్మ, అతిపెద్ద జానపద నృత్యంగా సరూర్ నగర్ బతుకమ్మ వేడుక రెండు గిన్నిస్ రికార్డులను సొంతం చేసుకుంది.

# తాగి వాహనాలు నడిపేటోళ్లూ టెర్రరిస్టులే

మొదటి పేజీ తరువాయి

ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, హైదరాబాద్‌లో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని ఆయన అన్నారు. నగరంలో డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతామని అన్నారు.దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో హైదరాబాద్ ఒకటని, కానీ ఇక్కడ మనం డ్రగ్స్ సమస్యను ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. డ్రగ్స్ సరఫరాదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని సజ్జనార్ అన్నారు. ఇతర రాష్ట్రాల పోలీసులతో సమన్వయం చేసుకుని ముందుకు వెళతామని ఆయన అన్నారు. అవసరమైతే మరింత సిబ్బందిని కేటాయించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.నగరంలో సైబర్ నేరాలను అరికట్టేందుకు అనేక చర్యలు చేపట్టామని ఆయన అన్నారు. నేరగాళ్లు ఎక్కువగా వృద్ధులను లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆయన తెలిపారు. సైబర్ నేరాలపై ప్రజలంతా అవగాహన పెంచుకోవాలని అన్నారు. స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడుల పేరుతో వచ్చే కాల్స్‌పై జాగ్రత్తగా ఉండాలని పిలుపునిచ్చారు. ఆన్‌లైన్ బెట్టింగ్ వల్ల యువత బాగా చెడిపోతోందని, అలాంటి వాటిని ప్రోత్సహించవద్దని ప్రముఖులను కోరారు.
డిజిటల్ అరెస్టుల పేరుతో వచ్చే కాల్స్‌ను విశ్వసించవద్దని ఆయన అన్నారు. అలాగే అరుదైన వ్యాధులకు ఔషధాలు అని చెప్పే వారిని కూడా నమ్మవద్దని హితవు పలికారు. ఆన్‌లైన్ మోసాలు చేసే వారిపై ప్రత్యేక నిఘా ఉంటుందని తెలిపారు. కల్తీ ఆహారంపై ప్రత్యేక దృష్టి పెడతామని సజ్జనార్ వెల్లడించారు. ఇందుకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు.మార్కెట్ ఇంటెలిజెన్స్ వ్యవస్థను ఏర్పాటు చేసి కల్తీ నేరగాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామని సజ్జనార్ తెలిపారు. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని ఆయన అన్నారు. ట్రాఫిక్ సమస్యను తగ్గించే ప్రయత్నం చేస్తామని తెలిపారు. ట్రాఫిక్ సమస్య వల్ల సమయం వృథా కావడంతో పాటు ఆరోగ్యం కూడా పాడవుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. చిన్నారులు, మహిళలపై అఘాయిత్యానికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# త్వరలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు..

## ఓటు వేయనున్న 3.99 లక్షల మంది ఓటర్లు

- మొదటి పేజీ తరువాయి

ఉన్నారు. నియోజకవర్గంలో 2,07,382 మంది పురుష ఓటర్లు, 1,91,593 మంది మహిళా ఓటర్లు, 25 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారని ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఈ నియోజకవర్గంలో ప్రతి 1,000 మంది పురుషులకు 924 మంది మహిళలు ఉన్నారు.ఓటర్లలో 18-19 ఏళ్ల వయస్సు ఉన్నవారు 6,106 మంది, 80 ఏళ్లు పైబడిన వారు 2,613 మంది, 1,891 మంది వికలాంగులు ఉన్నారు. దివ్యాంగుల ఓటర్లలో 519 మంది దృష్టి లోపం ఉన్నవారు, 667 మంది లోకోమోటివ్ వైకల్యం ఉన్నవారు, 311 మంది మూగ లేదా చెవిటి వారు, 722 మంది ఇతర వైకల్యం కలిగిన వారు ఉన్నట్లు తెలిపారు. 95 మంది విదేశీ ఓటర్లు ఉన్నట్లు తుది ఓటర్ల జాబితా వెల్లడించింది. సెప్టెంబర్ 2న విడుదలైన ముసాయిదా జాబితాలో మొత్తం 3,92,669 మంది ఓటర్లు ఉండగా, 6,976 కొత్త పేర్లను చేర్చడం, 663 మందిని తొలగించడంతో, ఈ సంఖ్య 3,98,982కు చేరుకుంది. సర్వీస్ ఓటర్లతో పాటు, మొత్తం ఓటర్ల సంఖ్య ఇప్పుడు 3,99,000కు చేరుకుంది.నియోజకవర్గంలోని 139 ప్రాంతాల్లో 407 పోలింగ్ కేంద్రాలలో ఉప ఎన్నికకు పోలింగ్ జరగనుంది. ప్రతి పోలింగ్ కేంద్రానికి సగటున 980 మంది ఓటర్లు ఉన్నారు. ఓటర్లు తుది ఓటర్ల జాబితాలో తమ పేర్లను ధృవీకరించుకోవచ్చని, నామినేషన్ల స్వీకరణ చివరి రోజు వరకు అభ్యంతరాలు ఏవైనా ఉంటే సమర్పించవచ్చని ఎన్నికల అధికారి తెలిపారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఈ నియోజకవర్గం లో 3,85,287 మంది ఓటర్లు ఉండగా, ఇప్పుడు ఓటర్ల సంఖ్య 3.49 శాతం పెరిగింది.బీహార్‌లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలతో పాటు తెలంగాణ సహా ఎనిమిది రాష్ట్రాలలో ఉప ఎన్నికలను పర్యవేక్షించడానికి కేంద్ర ఎన్నికల సంఘం పరిశీలకులను నియమించింది. బీఆర్ ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో జూబ్లీహిల్స్‌లో ఉపఎన్నిక అనివార్యమైంది. ఉప ఎన్నికల్లో మాగంటి సునీతను బీఆర్ఎస్ తన అభ్యర్థిగా ప్రకటించింది. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు అభ్యర్థులను ప్రకటించవలసి ఉంది.

# రాబోయే 3 నెలల్లోనూ విస్తారంగా వర్షాలు

మొదటి పేజీ తరువాయి

అక్టోబరులో ఉత్తరాంధ్ర, రాయలసీమలోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం కురిసే సీజన్‌లో నీటి వనరులు నిండటం, వ్యవసాయ పనులకు ప్రయోజనం చేకూరడంతో పాటు వరదల ముప్పు పొంచి ఉంటుందని పేర్కొంది. ఈ నేపథ్యంలో ఐఎండీ జారీ చేసే ముందస్తు హెచ్చరికలను అనుసరించి అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

### ముగిసినా.. వానలే

మరోవైపు దేశంలో అక్టోబరు నెలలోనూ సాధారణం కన్నా 15 శాతం అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశముందని ఐఎండీ తెలిపింది. తూర్పు ఈశాన్య, వాయవ్య భారతంలోని పలు ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా అధికంగా ఉంటాయని వెల్లడించింది. ఇతర ప్రాంతాల్లో సాధారణం కన్నా తక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. ఈ ఏడాది వర్షాకాలం మంగళవారంతో ముగిసిందని, వర్షపాతం సాధారణం కన్నా ఎనిమిది శాతం అధికంగా నమోదైందని తెలిపింది. జూన్ నుంచి సెప్టెంబరు వరకు సాధారణ వర్షపాతం 868.6 మిల్లీమీటర్లు కాగా, ఈ ఏడాది 937.2 మిల్లీమీటర్లుగా నమోదైంది. దక్షిణ భారత్‌లోని ఐదు వాతావరణ విభాగాలైన తమిళనాడు, కోస్తాంధ్ర, రాయలసీమ, కేరళ, దక్షిణ కర్ణాటకల్లో దీర్ఘకాల సగటు కన్నా 112 శాతం అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశముందని ఐఎండీ అంచనా వేసింది.

### బంగాళాఖాతంలో మరో వాయు'గండం'

గుజరాత్ పరిసరాల్లో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం బుధవారం లోగా అరేబియా సముద్రంలోకి ప్రవేశించనుందని, తర్వాత అది వాయుగుండంగా బలపడే అవకాశముందని పలు వాతావరణ మోడళ్లు అంచనా వేస్తున్నాయి. మరోవైపు మధ్య బంగాళాఖాతంలో మంగళవారం అల్పపీడనం ఏర్పడింది. ఇది పశ్చిమ మధ్య, వాయవ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడే సూచనలున్నాయని, శుక్రవారం నాటికి దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర మధ్యలో తీరం దాటొచ్చని ఐఎండీ పేర్కొంది. వీటి ప్రభావంతో

గురువారం వరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం అంచనా వేసింది. బుధవారం పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, తూర్పుగోదావరి, కృష్ణా జిల్లాల్లో, గురువారం అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, ఏలూరు, పశ్చిమగోదావరి, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో భారీ వానలు పడొచ్చని తెలిపింది.

# బీఆర్ఎస్ ఎగ్గొట్టిన హామీలతో కేసీఆర్ బాకీ కార్డు రిలీజ్

- మొదటి పేజి తరువాయి

బూత్ స్థాయి కార్యకర్తల సమావేశానికి మంత్రి వివేక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పదేండ్ల పాలనలో బీఆర్ఎస్ ఎగ్గొట్టిన హామీలతో రూపొందించిన 'కేసీఆర్ బాకీ కార్డు'లను మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌తో కలిసి విడుదల చేశారు. అనంతరం మంత్రి వివేక్ మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన హామీలేవీ బీఆర్ఎస్ నెరవేర్చలేదని అన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, నిరుద్యోగ భృతి తదితర హామీలు అమలు చేయలేదన్నారు. "బీఆర్ఎస్ హయాంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదు. ఈసారి కాంగ్రెస్‌ను గెలిపిస్తే భవిష్యత్తులో అధిక నిధులు ఇస్తాం. అభివృద్ధి కార్యక్రమాలు ఆగకుండా ఉంటాయి" అని పేర్కొన్నారు. బోరబండలో భారీ మెజార్టీ రావాలని పిలుపునిచ్చారు. "కాంగ్రెస్ సెక్యులర్ పార్టీ. అన్ని మతాలను, కులాలను సమానంగా చూస్తుంది. కార్యకర్తలు డోర్ టు డోర్ ప్రచారం చేసి ప్రజలకు నిజాలను తెలియజేయాలి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్, కాసుల మహేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### జూబ్లీహిల్స్ అభివృద్ధికి 140 కోట్లు ఇచ్చినం..

జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇప్పటివరకు రూ.140 కోట్లు కేటాయించినట్టు మంత్రి వివేక్?వెంకటస్వామి వెల్లడించారు. సీసీ రోడ్లు, డ్రైనేజీలు, నాలాలు , కమ్యూనిటీ హాల్స్?వంటి పనులు జరుగుతున్నాయని చెప్పారు. మంగళవారం రహమత్?నగర్?డివిజన్‌లోని రాజీవ్?గాంధీనగర్, ఇందిరానగర్?ఫేజ్?2, ప్రతిభానగర్, వినాయకనగర్?, బ్రహ్మశంకర్?నగర్, హెచ్‌ఎఫ్?నగర్?ఫేజ్?వన్, రహ్మత్?నగర్?బంగారు మైసమ్మ టెంపుల్?ప్రాంతాల్లో కమ్యూనిటీ హాళ్లు, సీసీ రోడ్లు, నాలాలు, అంగన్?వాడీ కేంద్రాల నిర్మాణానికి సంబంధించి రూ.15.25 కోట్ల అభివృద్ధి పనులకు మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ శంకుస్థాపన చేశారు. ఇందిరానగర్?ఫేజ్?టులో కమ్యూనిటీ హాల్?ను స్థానిక అధికారులతో శంకుస్థాపన చేయించారు. అనంతరం మంత్రి వివేక్ మాట్లాడుతూ.. "జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టిసారించాం. ముస్లిం మైనార్టీలు కబరస్థాన్‌కు స్థలం కేటాయించాలని గతంలో నన్ను కోరారు. ఈ విషయం గురించి సీఎంతో కూడా చర్చించాం. వివాదాలకు తావు లేకుండా త్వరలో వారికి స్థలం కేటాయిస్తాం" అని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, నవీన్?యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### 450 మంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ

తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో హబీబ్ ఫాతిమా నగర్ కమ్యూనిటీ హాల్‌లో 'ఇందిరమ్మ మైనారిటీ మహిళా శక్తి' పథకం కింద అర్హులైన 450 మంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. వీటిని మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. "బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధికి దూరమైంది. ఇందిరమ్మ మైనార్టీ మహిళా శక్తి పథకం కింద మహిళలకు కుట్టు మిషన్లు అందజేస్తున్నం. త్వరలో అన్ని నియోజకవర్గాల్లోనూ పంపిణీ చేస్తాం" అని వెల్లడించారు. మంత్రి వివేక్ మాట్లాడుతూ.. "మా ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తున్నది. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, సన్న బియ్యం అందజేస్తున్నం. మహిళలకు ప్రాధాన్యం కల్పించేలా ఉచిత బస్సు ప్రయాణం, సున్నా వడ్డీ రుణాలు వంటి పథకాలను ప్రవేశపెట్టాం" అని తెలిపారు.

# 5వ తేదీ నాటికి అభ్యర్థుల పేర్లు పంపండి

బీసీ రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలు, జీఓ జారీతో వెనుకబడిన వర్గాలకు జరిగే మేలు గురించి చెప్పాలని నిర్ణయించినట్లు మహేశ్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. అన్ని జడ్పీటీసీ స్థానాలకు జిల్లా ముఖ్యనేతలు ఏకాభిప్రాయంతో అభ్యర్థులను ఎంపిక చేయాలని, ఎక్కడైనా భిన్నాభిప్రాయాలు తలెత్తితే పీసీసీ తుది నిర్ణయం తీసుకుంటుందని ఆయన వివరించారు. అభ్యర్థుల ఎంపిక మొదలుకుని ప్రచారం, గెలుపు వరకు అందరూ సమష్టిగా పనిచేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఎంపీటీసీ స్థానాలకు ఎక్కడికక్కడ జిల్లా నేతలే అభ్యర్థులను ఎంపిక చేయాలని,
ఎక్కడైనా పోటీ అధికంగా ఉంటే పీసీసీ దృష్టికి తేవాలని సమావేశంలో నిర్ణయించినట్లు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. నామినేషన్ల స్వీకరణ ప్రారంభమయ్యేలోగా అభ్యర్థుల ఎంపిక పూర్తి చేయాలని పార్టీ యోచిస్తోంది.

# భద్రాచలం వద్ద గోదావరి రెండవ ప్రమాద హెచ్చరిక జారీ

● జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),సెప్టెంబర్ 30, భద్రాచలం వద్ద గోదావరి నదిలో నీటి మట్టం క్రమంగా పెరుగుతూ, మంగళవారం ఉదయం 3:30 గంటలకు 48.00 అడుగులకు చేరి రెండవ ప్రమాద హెచ్చరిక స్థాయిని దాటినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రకటించారు. ప్రస్తుతం నదీ ప్రవాహం ద్వారా 11,82,547 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవుతూ, 48.80 అడుగులుగా ఉన్నదని కలెక్టర్ తెలిపారు.

ఎగువ ప్రాంతాలలో కురిసిన భారీ వర్షాల ప్రభావంతో గోదావరి వరద ఉద్ధృతి కొనసాగుతుందని పేర్కొన్న కలెక్టర్, ముంపు ముప్పు ఉన్న గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులు ఇప్పటికే పునరావాస చర్యలు చేపట్టారని, అవసరమైతే మరిన్ని పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన వివరించారు. ప్రజల కోసం తాగునీరు, ఆహారం, వైద్య సేవలు, విద్యుత్ సరఫరా వంటి అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా సంబంధిత శాఖలను ఆదేశించారు.

కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ, పోలీస్, వైద్య, పంచాయతీ రాజ్, మున్సిపల్, విద్యుత్ తదితర శాఖల అధికారులు ముంపు ప్రాంతాల్లో నిరంతరం పర్యవేక్షణ చేస్తూ, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నారు. అదేవిధంగా, ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ గోదావరి లోకి దిగి స్నానం చేయరాదని, పడవ ప్రయాణాలు పూర్తిగా నిషేధించబడినట్లు స్పష్టం చేశారు. వరద నీరు ప్రవహిస్తున్న వంతెనలు, చెరువులు, వాగులు, కాలువల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సెల్ఫీలు లేదా వీడియోల కోసం ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టుకోకూడదని ఆయన విజ్ఞప్తి చేశారు.

జిల్లా యంత్రాంగం ప్రజలకు సులభంగా సహాయం అందించేందుకు ప్రత్యేక కంట్రోల్ రూములను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు ప్రజలు క్రింది నంబర్లకు సంప్రదించవచ్చని సూచించారు:

సబ్ కలెక్టర్ కార్యాలయం, భద్రాచలం - 08743-232444
వరదల కంట్రోల్ రూమ్ - 7981219425
జిల్లా కలెక్టర్ కార్యాలయం, పాల్వంచ - 08744-241950
ఐటీడీఏ కార్యాలయం, భద్రాచలం - 7995268352

ప్రజలందరూ అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించి, సురక్షిత ప్రదేశాల్లో ఉండాలని కలెక్టర్ కోరారు. జిల్లా యంత్రాంగం 24 గంటలూ అప్రమత్తంగా పనిచేస్తూ, ప్రజలకు సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నదని ఆయన తెలిపారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న గండు కొమురయ్య కి ఆర్థిక చేయూత

నిరుపేదలకు అండగా కొప్పుల హరిదీప్ రెడ్డి



సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :ఆత్మకూర్ (ఎం) సిద్దాపురం గ్రామానికి చెందిన గండు కొమురయ్యకి కాలుకి గాయాలు అయ్యి అనారోగ్యంతో బాధపడుతూ ఉన్నాడు ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో వారికి మాజీ సర్పంచ్ నాయిని నర్సింహా రెడ్డి చేతుల మీదుగా వారికీ 10,000 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సామ నరేందర్ రెడ్డి, సోలిపురం వెంకట్ రెడ్డి, లోడి రాజేందర్ గౌడ్,నిమ్మారెడ్డి నరేందర్ రెడ్డి, బండి మల్లయ్య,మంగ శ్రీనివాస్, నిమ్మారెడ్డి అశోక్ రెడ్డి,పెసరకాయల నర్సిరెడ్డి,బత్తిని శివ, యాట మల్లిఖార్జున,దండు మల్లేష్,దండు నవీన్, దండు శశి, బొంగు మధు, తదితరులు పాల్గొన్నారు

# హైదరాబాదులో హైటెక్ ఎగ్జిబిషన్ రూమ్ లో మేరా దేశ్ ఫైల్ కార్యక్రమానికి తరలి వెళ్లిన బిజెపి నాయకులు



సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :హైదరాబాదులో హైటెక్స్ ఎగ్జిబిషన్ గ్రౌండ్లో నిర్వహిస్తున్న మేరా దేశ్ ఫైల్ కార్యక్రమానికి ఆత్మకూరు మండలం నుండి తరలి వెళ్లిన బిజెపి నాయకులు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ జిల్లా కోశాధికారి గుజ్జా సోమ నరసయ్య రాష్ట్ర నాయకులు తుమ్మల మురళీధర్ రెడ్డి యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి కిసాన్ మోర్చా అధ్యక్షులు ఆంబోజు అంజయ్య యువ మోర్చా మండల ఉపాధ్యక్షులు ఏలూరు పవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# దుర్గామాత దగ్గర హెూమం కాల్చిన భక్తులు

సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్





భక్తులకు దుర్గామాత అవతారంలో దర్శనం ఇచ్చిన అమ్మవారు ఆత్మకూర్(ఎం) పల్లెర్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత దగ్గర దుర్గాష్టమి సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి దుర్గామాత హెూమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ సభ్యులు కొడిత్యాల నరేందర్ గుప్తా మాట్లాడుతూ దుర్గామాత హెూమం అనేది దుర్గాదేవిని పవిత్రమైన అగ్నిలో ఆవాహన చేసి చేసే ఒక హిందూ ఆచారం. ఇది దైవిక బలం, రక్షణ, ధైర్యం మరియు సానుకూల శక్తిని పొందడానికి,అలాగే చెడు శక్తులను ప్రతికూల ఆలోచనలను, మరియు జీవిత సమస్యలను ఎదుర్కోవడానికి సహాయపడుతుంది. ఈ హెూమం శారీరక, మానసిక బలాన్ని పెంచి, ధర్మ మార్గాన్ని చూపెడుతుంది అని అన్నారు ధర్మాన్ని రక్షించేది,చెడును సంహరించేది సద్గుణాలను అలంకరించేది, భక్తులకు ధైర్యం ప్రసాదించేది దుర్గామాతే అన్న సందేశాన్ని ఈ నవరాత్రి ఉత్సవాలు ప్రతిధ్వనిస్తున్నాయి.ప్రతిరోజూ కొత్త అలంకారంలో దర్శనమిస్తూ దుర్గామాత భక్తుల హృదయాలలో ఆధ్యాత్మిక జ్యోతి వెలిగిస్తుండటం ఈ శరన్నవరాత్రి ఉత్సవాలకు ప్రత్యేక మహిమను తీసుకొచ్చింది అని అన్నారు ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ సభ్యులు సోలిపురం మల్లారెడ్డి,సింగల్ విండో డైరెక్టర్ తండ నర్సింహా,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సామ నల్లారెడ్డి,రమేష్,ఉప్పలయ్య,రవికుమార్, మంజుల,లత, సంధ్య శ్రీలత, మల్లీశ్వరి, భవానిమాత స్వాములు మతాలు భక్తులు, తదితరులు పాల్గొన్నారు

# ధర్మసాగర్ మండల్ పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటి ఎన్నిక.



సి.కే న్యూస్ సెప్టెంబర్ 30 మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్ ధర్మసాగర్ మండల్లో ఉన్న సేవకులందరము స్థానిక ముప్పారం గ్రామములోని పాస్టర్. కె. రమేష్ . పి సి ఐ. చర్చినందు ఘనపురం నియోజకవర్గములోని పాస్టర్స్ సమక్షములో రెవరెండ్ ఎం. బాలస్వామి,ఆర్. నిర్మల్ జ్యోతి బాబు, రెవరెండ్. కె. దేవవరం . రెవరెండ్ కె.అశోక్ ఆధ్వర్యములో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొనడమైనది.

నూతన కమిటి1. అధ్యక్షులు : పాస్టర్. కె. మోజస్ ఉపాధ్యక్షులు : పాస్టర్. ఈ. కుమార్, ప్రధానకార్యదర్శి: పాస్టర్, యం. మోజస్ , సహాయ కార్యదర్శి : పాస్టర్. కె. మోజస్ , కోశాధికారి : పాస్టర్. ఆర్. రాజు కుమార్గారు.

కార్యవర్గ సభ్యులు,

పాస్టర్. ఈ. సతిష్ కుమారు పాస్టర్. జి. సాలోమోను, పాస్టర్. కె. రమేష్ , పాస్టర్, యం.శ్రీకాంత్ సౌత్ , సలహాదారులు.. పాస్టర్, సిహెచ్. దేవదాసు,. పాస్టర్. కె ఏలియా, పాస్టర్. బి. జాషువ , పాస్టర్. వి విజయం ఇట్టి కార్య వర్గ మంతటినాడు ఘనపురం నియోరుకవర్గములోనిదైవజనులు ప్రార్ధించి ఆశీర్వదించిరి.

# శ్రీ దుర్గ యూత్ ఆధ్వర్యంలో నాగులవంచ కచేరి సెంటర్లో మహా అన్నదానం.



సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.శ్రీదుర్గయూత్ఆధ్వర్యంలో 13వవార్షికోత్సవంలో భాగంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు మరియు పరిసర గ్రామ ప్రజలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గ యూత్ నిర్వహణ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మునుకుంట్ల సుబ్బారావు, అంబటి వెంకటి,
సీలివేరు సైదులు,సామినేని బాబూరావు,తోటకూరివెంకట నరసయ్య,ఆలస్యం రవి,
కొండా గోపి, రౌతు అప్పారావు, తోటకూరిచిన్న,వెచ్చమంగపతి రావు, సామినేని అప్పారావు, కందరబోయిన కొండలు, బైరుశ్రీరాములు,బైరు రామయ్య,కందిమల్లవీరబాబు,బైరు వెంకటేశ్వర్లు, కందిమల్ల రవి ,కందిమల్ల రామారావు, కాసాని బాల కుమార్ గౌడ్,
తురక వెంకన్న, వీరనాగులు, బహటం సురేష్
రాజు,అనగాని రామయ్య అనగాని సాయిరాం, గణేష్, బొల్లికొండ నాగరాజు, అనగాని సైదులు, యేసు గోపయ్య,బైరు
శ్రీను,బైరుఅప్పారావు,కందిమల్లజలయ్య,పుల్లయ్య,పొల్లంపెల్లివెంకయ్య,అనగానివీరయ్యతదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలి.



జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 30,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు రెండవ సాధారణ ఎన్నికలు (జడ్పిటిసి, ఎంపీటీసీ మరియు గ్రామ పంచాయతీ) నిష్పక్షపాతంగా, పారదర్శకంగా మరియు సజావుగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు పూర్తి సహకారం అందించాలన్నారు.రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు మరియు ఎన్నికల నిర్వహణపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల అభ్యర్థుల ఖర్చుల నమోదు, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు తదితర అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలు అందజేశారు. ప్రతి అభ్యర్థి ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని సూచించారు. పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించి ప్రతి అభ్యర్థికి సమాన హక్కులు కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు. రాజకీయ పార్టీలు తమ అభ్యర్థులకు ఎన్నికల ప్రవర్తన నియమావళిపై విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో జరిగే రాజకీయ సమావేశాలు, సభలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు, కరపత్రాల పంపిణీ, వీఐపీలు పాల్గొనే బహిరంగ సభలు తదితర కార్యకలాపాలు నిశితంగా పరిశీలించబడతాయని, వాటికి అయ్యే ఖర్చులు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం అభ్యర్థి ఖాతాలో నమోదు చేస్తామని కలెక్టర్ తెలిపారు.

రాజకీయ పార్టీలు ఎన్నికల అధికారికి సమాచారం ఇవ్వకుండా ఎన్నికలకు సంబంధించిన ఎలాంటి ముద్రణలు చేయరాదని, ఎన్నికల ఫ్లెక్సీలపై ముద్రిస్తున్న వారి ఫోన్ నెంబర్ తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు. రాజకీయ పార్టీల సమావేశాలు నిర్వహించుకునేందుకు అనుమతులు తప్పనిసరి అన్ని పార్టీలు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని సూచించారు. అలాగే, ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థనా స్థలాలలో రాజకీయ సమావేశాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకీయ పార్టీ ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ, ఎన్నికల నిర్వహణపై వచ్చిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, డిప్యూటీ జెడ్పీ సీఈవో కొండూరు చంద్రశేఖర్, డివిజనల్ పంచాయతీ అధికారి సుధీర్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అజ్మీర సురేష్, భారతీయ రాష్ట్ర సమి తి అనుదీప్, సిపిఐ పార్టీ శ్రీనివాస్, భారతీయ జనతా పార్టీ నోముల రమేష్, సిపిఐ ( ఎం) సత్యనారాయణ మరియు సిపిఐ ( ఎం సి ) గౌరీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు ఎం లోనేడే చండీ హెూమం



సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ ఆత్మకూరు మండల కేంద్రం లో శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం లో తొమ్మిదవ రోజు అమ్మవారు శ్రీ దుర్గా దేవి గా దర్శనం ఇచ్చారు అమ్మవారిని నిమ్మకాయల తో అలంకరించారు ఆలయ దర్మకర్త లు ఏనుగు సుగంధిని సురేందర్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు వారు మాట్లాడుతూ రేపు బుధవారం దేవాలయ ప్రాంగణంలో చండీ హెూమం నిర్వహిస్తున్నామని భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు వేద పండితులు అంఖిత్ శర్మ భక్తులకు పూజ జరిపించారు ఈ కార్యక్రమంలో దేవాలయ భక్తులు లోడి శంకర్ రోహిణి మనోహర్ లాల్ ఎద్దు మత్యగిరి కోల లక్ష్మయ్య పాల్గొన్నారు అమ్మవారి సేవ ను యువజన సంఘం సభ్యులు గట్టు విశాల్ సూర్య మహేశ్ బండారి సాయి కృష్ణ లోడి ప్రదీప్ ధనరాజ్ పవన్ లోడి సాయి కుమార్ సాయి చరణ్ లోడి వినోద్ లోడి మణికంఠ ఎల్మనేటి మత్యగిరి పాశం మణికంఠ శిగపంజాల వివేక్ వివేక్ రాజ్ బీసు నరేశ్ బూడిద శివ సాయిరాం నాతి పవన్ కోరె దుర్గా ప్రసాద్ ఉగ్గె ప్రమోద్ కోరె ప్రసాద్ పొన్నగాని నితీన్ కోరె హరీశ్ గట్టు విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు ను ఘనంగా సన్మానించిన పాతర్లపాడు గ్రామ శాఖ



సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్గా నియమితులైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర్లు ని ఘనంగా సన్మానించిన పాతర్లపాడు గ్రామశాఖ.

ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు బొర్ర శేషగిరిరావు, మాజీ ఎంపీటీసీ బొర్ర ప్రసాద్రావు, మాజీ సర్పంచ్ కాండ్ర పిచ్చయ్య, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కంచుమర్తి రామకృష్ణ, నాగులవంచ సొసైటీ డైరెక్టర్ శ్రీ లక్ష్మీనారాయణ, పాతర్లపాడు గ్రామ ఉపాధ్యక్షుడు కుటుంబరావు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు తితం ఆనందరావు, కాంగ్రెస్ నాయకులు మద్దినేని నాగేశ్వరరావు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, తుమ్మలపల్లి వెంకటేశ్వర్లు, కంచుమర్తి రమేష్, వట్టి కొండ నాగేశ్వరరావు, నల్లబోతు వెంకటేశ్వర్లు, ఎక్స్-వార్డ్ మెంబర్ సైదులు తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలి..

## రెండవ సాధారణ ఎన్నికల సన్నాహక సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్), సెప్టెంబర్ 30,** ఎన్నికలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో జరగనున్న జెడ్పిటిసి, ఎంపీటిసి మరియు గ్రామ పంచాయతీ రెండవ సాధారణ ఎన్నికలకు సంబంధించి మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు. నోడల్ అధికారులు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు ఎన్నికల నిర్వహణలో పాటించాల్సిన నిబంధనలు, అమలు చేయాల్సిన చర్యల గురించి ప్రత్యేక సూచనలు అందించారు.

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి జితేష్ పాటిల్ మాట్లాడుతూ.. జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు జెడ్పిటిసి, ఎంపీటిసి రెండు విడతలుగా మరియు గ్రామ పంచాయతీ మూడు విడతలుగా నిర్వహించనున్నట్లు వివరించారు. అక్టోబర్ 9న నోటిఫికేషన్ విడుదలై అదే రోజు నామినేషన్ల స్వీకరణ ప్రారంభమై అక్టోబర్ 17న ముగుస్తుందని చెప్పారు. అక్టోబర్ 23, 27 తేదీల్లో జెడ్పిటిసి, ఎంపీటిసి ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఫలితాలు నవంబర్ 11న ప్రకటించబడతాయి. గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ అక్టోబర్ 31, నవంబర్ 4, 8 తేదీల్లో మూడు విడతలుగా జరుగుతుందని, పోలింగ్ ముగిసిన రోజే సాయంత్రం ఫలితాలు ప్రకటించబడతాయని కలెక్టర్ వెల్లడించారు.

జిల్లా మొత్తం 22 మండలాల్లో రెండు విడతలుగా జెడ్పిటిసి మరియు ఎంపీటిసి ఎన్నికలు జరగనున్నాయి అని తెలిపారు. మొత్తం 22 జెడ్పిటిసి స్థానాలు, 233 ఎంపీటిసి స్థానాలు ఉండగా, మొదటి విడతలో భద్రాచలం డివిజన్ పరిధిలోని 11 మండలాల్లో 11 జెడ్పిటిసి, 113 ఎంపీటిసి స్థానాలకు గాను 602 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, రెండవ విడతలో కొత్తగూడెం డివిజన్ పరిధిలోని 11 మండలాల్లో 11 జెడ్పిటిసి, 120 ఎంపీటిసి స్థానాలకు గాను 669 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి అన్నారు. ప్రతి విడతలో 20 శాతం అదనపు రిజర్వ్ పోలింగ్ కేంద్రాలు కూడా సిద్ధంగా ఉంచుతున్నట్లు తెలిపారు.

గ్రామ పంచాయతీ ఎన్నికలు జిల్లా మొత్తం 471 గ్రామ పంచాయతీలు, 4,168 వార్డులు, 4,242 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి. మొదటి విడతలో 8 మండలాల్లో 159 గ్రామ పంచాయతీలు, రెండవ విడతలో 7 మండలాల్లో 156 గ్రామ పంచాయతీలు, మూడవ విడతలో 7 మండలాల్లో 156 గ్రామ పంచాయతీలలో నిర్వహించబడనున్నాయి అని కలెక్టర్ తెలిపారు.

సమావేశంలో ఎన్నికల వ్యయాల నమోదు, ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై తక్షణ చర్యలు, ఫ్లయింగ్ స్క్వాడ్ కార్యకలాపాలపై చర్చ జరిగింది. ఎన్నికల సమయంలో అధికారులు, సిబ్బంది ఎటువంటి రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనరాదని, ప్రభుత్వ కార్యాలయాల్లో రాజకీయ ఫొటోలు, క్యాలెండర్లు, వాల్ పోస్టర్లు, కటౌట్లు తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే రాజకీయ విగ్రహాలకు ముసుగులు కప్పాలని సూచించారు. ఎన్నికల సమయంలో అక్రమ నగదు, మద్యం పంపిణీని గుర్తించి అరికట్టడానికి ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ప్రత్యేక చర్యలు చేపడతాయని తెలిపారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్‌తోనే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అధికారులు ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నియమనిబంధనలు, చట్టాలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలు, బస్టాండ్లు, పబ్లిక్ పార్కులు వంటి ప్రదేశాల్లో ఉన్న హోర్డింగులు, బ్యానర్లు, పోస్టర్లు, స్టిక్కర్లు తొలగించాలని ఆదేశించారు. ప్రజలను ప్రభావితం చేసేలా గోడలపై రాసిన నినాదాలను చెరిపివేయాలని అధికారులన కలెక్టర్ ఆదేశించారు.

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ, ఎన్నికలను శాంతియుత వాతావరణంలో నిర్వహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ పకడ్బందీగా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపడుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద చట్టం, శాంతి భద్రతలు కాపాడటానికి మూడు అంచల భద్రత ఏర్పాటు కు ప్రత్యేక బలగాలు నియమించబడ్డాయని, అక్రమంగా నగదు, మద్యం పంపిణీ అడ్డుకట్ట వేసేందుకు గాను అంతర్రాష్ట్ర సరిహద్దులు వద్ద చెక్ పోస్టులు ఏర్పాటుచేసి అక్రమ రవాణా వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు స్వేచ్ఛగా, ఎటువంటి ఒత్తిడి లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి పోలీసులు పూర్తిస్థాయి సహకారం అందిస్తారని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు.

ఈ సమావేశంలో ఏ ఈ ఆర్ ఓ లు, నోడల్ అధికారులు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు మరియు ఎం పి ఓ లు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భగవాన్ దాస్ కాలనీ అమ్మవారి సన్నిధిలో మహా అన్నదాన కార్యక్రమం.







### సద్దుల బతుకమ్మకు భారీ ఎత్తున హాజరైన మహిళలు...

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్) సెప్టెంబర్ 30,**
భద్రాచలంలో భగవాన్ దాస్ కాలనీ లో సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. అమ్మవారి ఆలయం వద్ద అమ్మవారు సరస్వతి అలంకరణలో దర్శనమిచ్చారు చిన్నారులు పూజ కార్యక్రమం పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. 1200 మందికి పైగా భక్తులు అన్నదానం లో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. తీరొక్క పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను మహిళలు కూడళ్ల కు తీసుకువచ్చి గుంపులుగా చేరి పాటలతో, ఆటలతో హోరెత్తించారు. ,ఆడపిల్లల నుంచి పెద్ద వారిదాకా అందరూ ఉత్సాహంగా పాల్గొని పండుగను జాతర వాతావరణంలో కొనసాగించారు. ప్రతి ఇంటి మహిళలు తమ ఇళ్లలో తయారు చేసిన బతుకమ్మలను రంగుల పూలతో అలంకరించి తీసుకువచ్చారు. పూల సువాసన, పాటల రాగాలు, చప్పట్ల శబ్దాలతో ప్రాంతమంతా ఉత్సవ వాతావరణాన్ని సంతరించుకుంది. మహిళలు ఒకే తీరులో వలయంగా కూర్చుని ఆటలాడటం, పాటలు పాడటం చూసి చిన్నారులు కూడా ఉత్సాహంతో పాల్గొన్నారు. సద్దుల బతుకమ్మ వేడుకల్లో స్థానికులు భారీ ఎత్తున పాల్గొని ఒకరితో ఒకరు శుభాకాంక్షలు పంచుకున్నారు. అంతా పూల వర్ణాలతో మెరిసిపోతూ సద్దుల బతుకమ్మ జాతర ఘనంగా ముగిసింది.
ఈ కార్యక్రమంలో కుంజా ధర్మా, భూక్యా రంగా, ముగడ హరినాథ్, ఎస్కే సిరాజ్, ఆడబాల వెంకటేశ్వర్లు, ప్రియ, సున్నం భూలక్ష్మి, తెల్లం సునీత, కే రామకృష్ణ, గణేశ్, శ్రీదేవి, పి రాంబాబు, జ్యోతి, అరుణ, కే శ్రీను, నిర్మల, రామకృష్ణ, వీరమణి,నాగేశ్వర రావు, కౌసల్య, కుమారి, అనిత,సుదర్శన్, రామాచారి, స్వరూప, సుశీల, లీలావతి, సాయి, ప్రియాంక, రమణమ్మ, క్రిష్ణ ప్రియ,ఉష, వాణి, రమణ, కమల, యశోద, మీనా, గణేష్, బి రాజేశ్వరి, సమ్మక్క సారక్క దేవుడమ్మ, మహేష్, సంతోష్,హరికృష్ణ, గోపాల కృష్ణ, లత, రమ్య, జయ, మని, భక్తులు మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.













# పేదలకు నాణ్యమైన ఇళ్ల స్థలాలు, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి - సీపీఎం డిమాండ్

**సీ కే న్యూస్ :**గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని సీపీఎం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం రామలింగాపురం శాఖాసమావేశం జుటిక సురేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా నాయకులు ఉషా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో పేదలకు కేటాయించిన ఇళ్ల స్థలాల లేఅవుట్లు ఊరికి దూరంగా, నివాసయోగ్యం కాని ప్రదేశాల్లో ఉండటంతో అవి ఉపయోగపడలేదని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం మాత్రం అర్హులైన వారికి నివాసయోగ్యమైన ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు.మండల నాయకులు రాయల మాలకొండయ్య మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీరు, డ్రైనేజీ, వీధిదీపాలు, రోడ్ల వంటి మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రామలింగాపురం ఎస్సీ కాలనీలో డ్రైనేజీ, విద్యుత్ దీపాలు లేకపోవడం, ఇమ్మడి చెరువు ఎస్సీ కాలనీలో డ్రైనేజీ సమస్యలు, గణేష్ ని కంద్రిక ఎస్సీ కాలనీలో రోడ్డు సౌకర్యం లేకపోవడం వంటి సమస్యలను ప్రస్తావించారు. ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో మల్లెల దేవమ్మ, కొండపోగు భాగ్యమ్మతో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ జడ్పిటిసి వాకిటి పద్మా అనంతరెడ్డి.



**సీ కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 30.**
వలిగొండ మండల పరిధిలోని అరూర్ గ్రామంలో బీసీ కాలనీలో శ్రీ దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మాజీ జెడ్పిటిసి వాకిటి పద్మా అనంత రెడ్డి దంపతులు శ్రీ దుర్గా మాత పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులు అందరికీ ఉండాలని వారు అన్నారు.దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులకు 11011/- రూపాయలు పూజా సామాగ్రికి అందజేశారు.అనంతరం ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ,నాయకులు బండారు చిన్న నరసింహారెడ్డి,ఎలిమినేటి పెంటయ్య,లోతుకుంట రాములు,లక్ష్మణ్,బైకాని మల్లేశం,చిలకమర్రి బ్రహ్మాచారి, యాదయ్య,మల్లేశం, ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పెబ్బేరు సంత స్థలం కాపాడే బాధ్యత ఎప్పటికీ నాదే...

- మాట ఇచ్చాను తప్పక నెరవేరుస్తాను...
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**పెబ్బేరు సెప్టెంబర్30 (సి కే న్యూస్)**తెలంగాణ రాష్ట్రంలో అతి పెద్ద పెబ్బేరు సంత పరిష్కారం చేయవలసిందిగా సంత పరిరక్షణ సమితి నాయకులు మంగళవారం వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి,ని ఆయన నివాసంలో కలిశారు.దీనికి ఆయన స్పందిస్తూ పెబ్బేరులోని 30 ఎకరాల స్థలాన్ని కచ్చితంగా సంతకే కేటాయించబడుతుంది.. కొన్ని రకాల లీగల్ సమస్యలు ఉన్నందువలన అన్నింటిని అడ్డు తొలగించుకుని త్వరలోనే పెబ్బేరు మండల ప్రజలకు సంత విషయంలో శాశ్వత పరిష్కారం అందిస్తానని ఎవరు దిగులు చెందవలసిన అవసరం లేదని హామీ ఇచ్చారు.

# నెమలికొండ లక్ష్మి కి నివాళులర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు




**సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.** ఈరోజు పాతర్లపాడు గ్రామంలో నెమలికొండ బ్రహ్మాచారి భార్య లక్ష్మి హఠాత్ మరణానికి చింతిస్తున్నాము.
ఈ కార్యక్రమంలో చింతకాని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మరియు మత్కేపల్లి మార్కెట్ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో పాతర్లపాడు గ్రామ శాఖ అధ్యక్షుడు బి శేషగిరిరావు మాజీ సర్పంచ్ కె పిచ్చయ్య మాజీ ఎంపీటీసీ బి ప్రసాద్ రావు చింతకాని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కంచుమర్తి రామకృష్ణ నాగులవంచ సొసైటీ డైరెక్టర్ లక్ష్మీనారాయణ కాంగ్రెస్ నాయకులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు మద్దినేని నాగేశ్వరరావు నల్లబోతు వెంకటేశ్వరరావు కంచుమర్తి రమేష్ వట్టి కొండ నాగేశ్వరరావు ఎక్స్ వార్డ్ మెంబర్ సిరివెర్ సైదులు తుమ్మలపల్లి వెంకటేశ్వర్లు తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# వలిగొండ లో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం.



**వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 30.** యూత్ కాంగ్రెస్ వలిగొండ మండల అధ్యక్షులు మైసోళ్ళ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ సందర్భంగా రాం నగర్ కాలనీ, బొ్రడాయి వాడ లో 100 మంది మహిళలకు భువనగిరి శాసన సభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి చేతులమీదగా కోలలు పంపిణి చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో మండల,పట్టణ అధ్యక్షులు పాశం సత్తి రెడ్డి,కిష్టయ్య, నూతి రమేష్ మైసోళ్ళ లక్ష్మి నర్సింహా, యాదగిరి,బత్తిని సత్య నారాయణ, తిరుపతి,రవి, సురేష్,బుగ్గ ఉదయ్, సోమేశ్, శ్రీను,రంజిత్,అరుణ్ విన్ను, బాలు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేపీ నాయకత్వంలోనే జర్నలిస్టులకు న్యాయం

- ఘనంగా సన్మానించిన ఎస్బి బాలు, శంకర్, వానరసి జగన్
- టీడబ్ల్యూజేఎఫ్ డివిజన్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ తదితర జర్నలిస్టులు



సి కె న్యూస్ షాద్ నగర్, ప్రతి నిధి.టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఖాజా పాషా నాయకత్వంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి మార్గం దక్కుతుందని జర్నలిస్టులు ఎస్పీ బాలు , శంకర్, జగన్ అన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ డివిజన్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులైన ఖాజాపాషా కేపి నీ కలిసి పూలమాలలు, శాలువాతో సత్కరించారు. జర్నలిస్టుల వృత్తిలో బాగంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ, ఆ సమస్యలకు సరైన పరిష్కార మార్గాలు చూపగలిగిన సమర్థవంతమైన నాయకుడు ఖాజా పాషా అని సహ జర్నలిస్టులు అన్నారు. మీడియా బలపడితేనే ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందనీ, సమాజానికి వెలుగునిచ్చే మీడియా అభివృద్ధి చెందితేనే ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందని, అందుకు ఖాజాపాషా లాంటి వ్యక్తి నాయకత్వం తప్పనిసరిగా కావాలని అన్నారు. రాబోయే రోజులలో జర్నలిస్టుల సమస్యలపై ప్రమాద భీమా, వైద్యం, విద్య, భద్రత వంటి సదుపాయాలు కల్పించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార మార్గం చూపాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ డివిజన్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, జర్నలిస్టు ఎస్బి బాలు , నర్సింహ రెడ్డి , శ్రీశైలం, శంకర్ ,వానరసి జగన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ కు వినతి పత్రం అందజేసిన (టీఆర్ టీఎఫ్ )జనరల్ సెక్రెటరీ మునగాల సతీష్ కుమార్.. మరియు ఉపాధ్యాయులు

190 జీఓ హర్షణీయం శాశ్వత స్థానిక ప్రతిపాదికన చేయండి



సి కె న్యూస్ షాద్ నగర్, ప్రతి నిధి.
జీవో 317తో డిస్లోకేట్ అయిన ఉపాధ్యాయులకు జీవో 190 ద్వారా ఉపశమనంతో అయ్యిందని మరికొన్ని సమస్యలతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు వినతి పత్రం అందజేసిన ఉపాధ్యాయులు.తెలంగాణ ప్రభుత్వం జీవో 317 అమలుతో స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు ఉపశమనం కల్పించేందుకు జీవో 190ని జారీ చేసినందుకు ఉపాధ్యాయ సంఘాలు కృతజ్ఞతలు తెలిపాయి. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ నాయకులు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.
ఉపాధ్యాయ సంఘాల వాదన
ఫెడరేషన్ నాయకులు మాట్లాడుతూ, జీవో 190 ద్వారా డిస్లోకేట్ అయిన ఉపాధ్యాయులకు మూడేళ్లపాటు డిప్యూటేషన్ అవకాశం కల్పించడం స్వాగతించదగిన చర్య అని అన్నారు. అయితే, ఇంకా పలు అంశాల్లో అన్యాయం జరుగుతోందని, వాటిని సవరించాలని కోరారు.
ఉపాధ్యాయుల ప్రధాన డిమాండ్లు
స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు ఉపశమనం జీవో 190 పరిధిలో స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులను కూడా పరిగణనలోకి తీసుకోవాలి.
శాశ్వత బదిలీ అవకాశం డిప్యూటేషన్‌పై వెళ్లిన ఉపాధ్యాయులు తమ స్వజిల్లాలకు శాశ్వతంగా చేరే అవకాశం కల్పించాలి. 10వ షెడ్యూల్‌లో ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయులు అర్హులు కాదన్న నిబంధనను రద్దు చేయాలి.%ఖూఎవీ% పోస్టులకు సమాన అవకాశం %ఖూఎవీ% పోస్టులు ప్రమోషన్ ద్వారా నింపబడుతున్నందున, వీరిని %వా+u%లతో సమానంగా పరిగణించి బదిలీలలో అవకాశం కల్పించాలి.
పండిట్, %ూజు% పోస్టుల అప్‌గ్రేడ్ అయిన పండిట్,పోస్టులలో పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు తమ స్వజిల్లాలకు చేరేలా సవరణలు చేయాలి. %ఁజూ% పూల్‌లోని ఖాళీలను ఓపెన్ చేసి, డిస్లోకేట్ అయిన ఉపాధ్యాయులకు ఉపశమనం కల్పించాలి.వినతిపత్రం స్వీకరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఉపాధ్యాయుల సమస్యలను పూర్తిగా అర్థం చేసుకున్నామని, వీటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.జీవో 190 ఒక ముందడుగు అయినప్పటికీ, ఉపాధ్యాయులు విజ్ఞప్తి చేశారు.

# దుర్గామాతకి ప్రత్యేక పూజలు చేసిన మాజీ సర్పంచ్ నాయిని నర్సింహా రెడ్డి దంపతులు



సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ ఆత్మకూర్(ఎం)
పల్లెర్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాతకి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ సర్పంచ్ నాయిని నర్సింహా శశికల రెడ్డి దంపతులు వారు మాట్లాడుతూ అమ్మవారి ఆశీర్వచనాలు అందుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఘనంగా ఆయుదాలకు పూజ:-



- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

పెబ్బేరు సెప్టెంబర్30 (సి కే న్యూస్)నిరంతరం ప్రజా సేవలో జీవించే జిల్లా పోలీసులకు శాంతి భద్రతల పరిరక్షించడంలో, నేరాలను నియంత్రించడంలో జిల్లా పోలీసులు సఫలీకృతం అవ్వాలని నవరాత్రుల సందర్భంగా దుర్గాదేవి అనుగ్రహంతో విజయం వరించాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. మంగళవారం రోజు దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని విజయదశమి పర్వదినం సందర్భంగా నవరాత్రి వేడుకల్లో దుర్గాష్టమి సాయుధ దళ పోలీసుకార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ వారి సతీమణి అపర్ణ మరియు పోలీసు అధికారులతో కలిసి పోలీసులు విధులలో వినియోగించే ఆయుదాలకు, మరియు వాహనాలకు,ప్రత్యేక పూజలు నిర్వహించారు.
విధి నిర్వహణలో పోలీసులు ఉపయోగించే ఆయుధాలకు, వాహనాలకు, ఎలాంటి ఆటంకం,అవరోదం లేకుండా ఉండాలని బ్రాహ్మణుల మంత్రోచ్ఛారణాల మధ్య పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... శాంతి భద్రతల పరిరక్షణలో, నేరాలను నియంత్రించడంలో జిల్లా పోలీసు శాఖ సఫలీకృతం అవ్వాలని, దుర్గా మాత కరుణ కటాక్షాలు జిల్లా పోలీసులకు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షిస్తూ పోలీసు ఆయుధాలకు,వాహనాలకు పూజలు నిర్వహించామన్నారు.
జిల్లా పోలీసు యంత్రాంగం అహర్నిషలు ప్రజలకు అందుబాటులో ఉండి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకొనేలా దుర్గా మాత కరుణా,కటాక్షాలు అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడు పోలీసువారిపై ఉండాలని ఎస్పీ కోరారు.జిల్లా ఎస్పీ పోలీసు అధికారులకు,సిబ్బందికి, ప్రజలకు వారి వారి జీవితాలలో ఈ విజయదశమి శాంతి సౌభాగ్యాలను విలసిల్లేలా ఆ దుర్గమ్మ ఆశీస్సులు అందించాలని దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ సతీమణి తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు,బండి అపర్ణ,వనపర్తి సాయుధ దళ అదనపు ఎస్పీ,వీరారెడ్డి, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు,వనపర్తి సీఐ, కృష్ణయ్య,కొత్తకోట సీఐ,రాంబాబు,స్పెషల్ బ్రాంచ్ సీఐ,నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, శ్రీనివాస్,అప్పలనాయుడు, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు,వినోద్, సురేందర్, మగ్దూం బారి,జిల్లాలోని ఎస్సైలు,సాయుధ దళ పోలీసు సిబ్బంది, మహిళ సిబ్బంది జిల్లా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రామాలయం సెంటర్ లో మహా అన్నదానం.

ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మదుపల్లి భాస్కర్,కూరపాటి కిషోర్.





సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండల కేంద్రంలోని రామాలయం వద్ద మంగళవారం నాడు దుర్గా దేవి నవరాత్రులు సందర్భంగా కమిటీ సభ్యులు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్.మదుపల్లి భాస్కర్ గౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్ తో కలిసి మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం అమ్మవారి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈటీవల చింతకాని,ముదిగొండ మండలాల మార్కెట్ కమిటీ లో ఏఎంసీ మెంబర్ గా నియమితులైన షేక్ ఖాసిం ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ సభ్యులు కొప్పుల గోవిందరావు,బండి సైదేశ్వర్రావు,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు అబ్దుల్ మజీద్,మల్లెల వెంకటేశ్వర్లు,మదుపల్లి నాగేశ్వరావు,పెద్దగొళ్ళ వెంకటనారాయణ,బండి తిరపయ్య,కొమ్మిని రామారావు,తూము భిక్షం,లగడపాటి సాయి కుమార్,కొడవకంటి సైదేశ్వరావు,పొట్ల నరసింహారావు,లగడపాటి జోగారావు,మదుపల్లి రాంప్రసాద్,ఉసికల సైదేశ్వరావు మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ.

- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 30,తెలుగు సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పూల పండుగ బతుకమ్మ పండుగ అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. బతుకమ్మల చివరి రోజు సోమవారం రాత్రి సద్దుల బతుకమ్మ సందర్భంగా పాత పాల్వంచ లోని చింతల చెరువు కట్ట ,నెహ్రూ నగర్ లోని రాతి చెరువు కట్ట మీద మహిళలు బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతికి అద్దం పట్టే పూల పండుగ బతుకమ్మ పండుగ అన్నారు.ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆటపాటలతో వేడుకలు జరుపుకోవాలని కొత్వాల అన్నారు.
మైసమ్మ తల్లి దేవాలయంలో : పాత పాల్వంచ లోని మైసమ్మ తల్లి దేవాలయంలో వందలాది మంది మహిళలు బతుకమ్మలు పేర్చి పాటలు పాడుతూ నృత్యాలు చేశారు.



ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పైడిపల్లి మహేష్,కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్,కాపర్తి వెంకటాచారి, షేక్ చాంద్ పాషా,డిష్ నాగేశ్వరరావు,కాపా శ్రీను, అలెక్స్, మైసమ్మ తల్లి దేవాలయం కమిటీ సభ్యులు మసనం శరత్, వంగా రమేష్, కోసూరి కిరణ్ కుమార్, రౌతు మల్లేష్,కరుకుల సతీష్,పాశం నాసరయ్య తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమం సమాజంలో సేవా భావాన్ని ఐక్యతను పెంపొందిస్తుంది

– చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్





సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) సెప్టెంబర్ 30:అన్ని దానాల కన్నా అన్నదానం చాలా గొప్పదని చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని 13వ వార్డు రామ్ నగర్ లోని దుర్గా యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ కుమార్ గౌడ్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేవి ఉత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం సమాజంలో సేవా భావాన్ని ఐక్యతను పెంపొందిస్తుందని అన్నారు.హిందూ పురాణాల ప్రకారం, దానాల్లో ఉత్తమమైన దానం అన్నదానమని పెద్దలు చెబుతారు. ఎందుకంటే ఒకపూట భోజనం పెట్టి ఆకలితో ఉన్న వారి కడుపు నింపొచ్చు. ఇలా ఇతరుల కడుపు నింపడం వల్ల ఎంతో పుణ్యం లభిస్తుందని చాలా మంది నమ్ముతారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మాజీ ఉపసర్పంచ్ పాక పద్మ చిరంజీవి, కాంగ్రెస్ పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ యువజన నాయకులు తొర్పునూరి రవి గౌడ్,మార్గం స్వామి, మార్గం నరసింహ, బెల్లి కృష్ణ, కడెం వెంకటేష్, తొర్పునూరి బాబు, బోదుల మురళి,మార్గం లింగస్వామి, మోగుదాల రాకేష్, జంగయ్య జంగయ్య, చెవగోని మహేష్, ఉత్సాహ కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# చింతకాని లో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు.

అమ్మవారి పూజ లో పాల్గొన్న ఖమ్మం బిలీఫ్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ మండెంపూడి రామజ్యోతి.



సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండల కేంద్రంలో సోమవారం రాత్రి సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా ముఖ్య అతిథిగా ఖమ్మం జిల్లా కేంద్రంలోని బిలీఫ్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ మండెంపూడి రామజ్యోతి పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు అనంతరం దుర్గా దేవి పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.రామజ్యోతి సద్దుల బతుకమ్మ వేడుకలను పురస్కరించుకొని మాట్లాడుతూ ఖమ్మం వచ్చిన ఏడు సంవత్సరాల నుండి చింతకాని గ్రామ ప్రజలు బతుకమ్మ పండుగ వేడుకలకు వచ్చి ఇక్కడ బతుకమ్మ మీ అందరితో కలిసి పండుగ జరుపుకోవడం సంతోషంగా ఉందని,మంచి వాతావరణంలో ఇలాంటి పండుగలు మరెన్నో జరుపుకోవాలని,మీరు చేసే ప్రతి కార్యక్రమం ఎంతో గొప్పదని గ్రామ ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చింతకాని మాజీ నీటి సంఘం అధ్యక్షుడు కిలారు జగన్మోహనరావు,మాజీ సర్పంచ్ కిలారు సరోజిని,మనోహర్ బాబు,పొనుగోటి రత్నాకర్,గడ్డం కోటేశ్వర్రావు,దమ్మాలపాటి వెంకటేశ్వర్లు,షేక్ జానిమియా,మస్త్యశాఖ అధ్యక్షుడు జలగనబోయిన కృష్ణ,మాజీ ఎంపీటీసీ రాంబాయి,రహమతుల్లా,కోల నాగేశ్వరావు,షంషుద్దీన్,కిలారు మనోహర్ బాబు యూత్ సభ్యులు మరియు వివిధ పార్టీల నాయకులు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# నవరాత్రి ఉత్సవాలలో భవాని దీక్షలో ప్రసాదాన్ని స్వీకరిస్తున్న భవానీలు.



సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.
ఈరోజు నాగులవంచ గ్రామంలో కచ్చేరి సెంటర్లో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ దుర్గా యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పినటువంటి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారి దగ్గర దీక్ష చేపట్టిన భవానీలు అందరు కూడా కలిసికట్టుగా అమ్మవారి భజనలు చేయటం జరిగింది ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు భవానీలు ప్రసాదాన్ని స్వీకరించడం జరిగింది.

# పారదర్శకంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహణ..

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశమైన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, సెప్టెంబర్-30:** ఖమ్మం జిల్లాలో స్థానిక సంస్థల (గ్రామ పంచాయతీలు, ఎంపిటిసి, జెడ్పిటిసి) ఎన్నికలను పారదర్శకంగా నిర్వహణకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.
మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమీషన్ జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం జిల్లాలో స్థానిక సంస్థ ఎన్నికలను పారదర్శకంగా, ఎన్నికల నియమావళి ప్రకారం ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా ఎన్నికల యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు.
జిల్లాలో మొత్తం 20 మండలాల్లో 571 గ్రామ పంచాయతీలు, 5214 వార్డులు, 99 షెడ్యూల్డ్ ప్రాంతం గ్రామ పంచాయతీలు, 461 నాన్ షెడ్యూల్డ్ ప్రాంతం గ్రామ పంచాయతీలు ఉన్నాయనీ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 5214 గ్రామ పంచాయతీ పోలింగ్ స్టేషన్లు, 737 కేంద్రాల్లో ఏర్పాటు చేశామని, మండల గుర్తింపు ప్రకారం 20 జెడ్పీటీసీలు, 283 ఎంపీటీసీలు, 1580 ఎంపీటీసీ పోలింగ్ స్టేషన్లు, 593 ఎంపీటీసీ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు, 40 జోనల్ అధికారులు, 20 ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు, 16 ఎస్.ఎస్.టి. టీములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జులై 10 నాటికి ఉన్న ఓటర్ల వివరాల ప్రకారం పురుషులు 3,88,243, మహిళలు 4,14,425, ఇతరులు 22 మంది కలిపి మొత్తం 8,02,690 మందికి ఓటు వేయడానికి అవకాశం ఉందని తెలిపారు.
జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రక్రియ రెండు విడతల్లో, గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ మూడు విడతల్లో నిర్వహించనున్నామని, ప్రతి విడతలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ కు అనుగుణంగా నామినేషన్, పరిశీలన, పోలింగ్ తేదీలు నిర్ణయించామని, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన నుండి వెంటనే అమలులోకి వచ్చిందని తెలిపారు.
ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిపిఓ ఆశాలత, డివిజనల్ పంచాయతీ అధికారులు రాంబాబు, విజయలక్ష్మి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శి జి విజయ్ కుమార్ కుటుంబ సభ్యులు

హిందు పర్వదినాల్లో అత్యంత పవిత్రమైన ఉత్సవాలే శరన్నవరాత్రి ఉత్సవాలు



**సి కే న్యూస్ షాద్ నగర్:సెప్టెంబర్ 30:** మనిషిలో సద్గుణాలు పెంపొందాలన్నా, కర్మ విముక్తి కావాలన్నా, మానసిక శక్తిని పెంపొందించుకోవాలన్న దుర్గామాత అమ్మవారిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించాలని కేటీఆర్ సేన రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ జి విజయ్ కుమార్ కోరారు. దసరాసర నవరాత్రి ఉత్సవాల పురస్కరించుకొని సోమవారం సాయంత్రం చెక్కలోని గూడ గ్రమంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, అన్న ప్రసన్న స్వాములకు బిక్ష పెట్టారు. తొమ్మిది రోజులపాటు అమ్మవారిని వివిధ రూపాల్లో కొలుస్తూ పూజలు చేయడం మన సంప్రదాయమని, హిందూ పర్వదినాలలో అత్యంత పవిత్రమైన, భక్తి శ్రద్ధలతో కూడిన ఉత్సవాలు శరన్నవరాత్రి ఉత్సవాలు అని పేర్కొన్నారు. దసరా పర్వదినం అమ్మవారికి చేసే పూజా తంతువు అధర్మంపై ధర్మం గెలుపును సూచిస్తుందని అభిప్రాయపడ్డారు. అమ్మవారి కార్యక్రమంలో దయ , కృపతో రైతులు సంతోషంగా ఉండాలని, సకలజనులు ప్రశాంతమైన వాతావరణంలో జీవనం సాగించాలని ఆకాంక్షించారు.

# సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.









**వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 30.** యూత్ కాంగ్రెస్ వలిగొండ మండల అధ్యక్షులు మైసోళ్ళ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ సందర్బంగా రాం నగర్ కాలనీ, బొడ్రాయి వాడ లో 100 మంది మహిళలకు భువనగిరి శాసన సభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి చేతులమీదగా కోలలు పంపిణి చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో మండల,పట్టణ అధ్యక్షులు పాశం సత్తి రెడ్డి,కిష్టయ్య, నూతి రమేష్ మైసోళ్ళ లక్ష్మి నర్సింహా, యాదగిరి,బత్తిని సత్య నారాయణ, తిరుపతి,రవి, సురేష్,బుగ్గ ఉదయ్, సోమేశ్, శ్రీను,రంజిత్,అరుణ్ విన్ను, బాలు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణం సకాలంలో పూర్తి చేయాలి....

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- బోనకల్ మండలం లక్ష్మీపురంలో చేపట్టిన యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణ పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి బోనకల్, సెప్టెంబర్ - 30:**
అంతర్జాతీయ ప్రమాణాలతో జిల్లాలో చేపట్టిన సమీకృత గురుకులాల నిర్మాణ పనులు సకాలంలో పూర్తి అయ్యే లాగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు.
అదనపు కలెక్టర్, మంగళవారం బోనకల్ మండలం లక్ష్మీపురంలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా సమీకృత గురుకుల భవన నిర్మాణ పనులను తనిఖీ చేసారు.
ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నిర్మాణ స్థలంలో జరుగుతున్న పనులను మ్యాప్ ప్రకారం పరిశీలించారు. అద్భుతమైన మేధస్సుతో కూడిన మానవ వనరులను అందించడమే యంగ్ ఇండియా సమీకృత రెసిడెన్షియల్ స్కూల్స్ లక్ష్యమని, ప్రపంచ స్థాయి విద్యా బోధన అందించడమే లక్ష్యంగా ఎటువంటి లోటుపాట్లు లేకుండా నాణ్యత ప్రమాణాల మేరకు నిర్మాణ పనులు ఉండాలని అన్నారు.
ప్రపంచంతో పోటీ పడే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దే%శీ%దుకు ఈ స్కూల్ లో అంతర్జాతీయ ప్రమాణాలతో అన్ని ఏర్పాట్లు ఉండే విధంగా నిర్మిస్తున్నట్లు, విద్యార్థులకు చదువుతో పాటు ఇండోర్, ఔట్ డోర్ క్రీడలు ఆడుకునేందుకు సౌకర్యవంతంగా ఉండేలా సమీకృత గురుకులాలు డిజైన్ చేసినట్లు, ఈ గురుకులంలోనే టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ కోసం క్వార్టర్స్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఆకాడమిక్ బ్లాక్ మార్చి లోగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. అన్ని బ్లాకులకు సంబంధించి డ్రాయింగ్ లు సమర్పించాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో విద్యా శాఖ ఇఇ బుగ్గయ్య, బోనకల్ మండల తహసీల్దార్ రమాదేవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో అందించిన సేవలకు ధన్యవాదాలు...



- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- జిల్లా కలెక్టర్ ను కలిసిన ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందం సిబ్బంది

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, సెప్టెంబర్-30:** ఎన్.డి.ఆర్.ఎఫ్. సిబ్బంది జిల్లాలో అందించిన సేవలకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ధన్యవాదాలు తెలిపారు.
ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందం జిల్లాలో 3 నెలలుగా సేవలు అందించి తిరిగి హైదరాబాద్ వెళ్తున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ ను కలెక్టరేట్ లోని వారి ఛాంబర్ లో కలిసారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎన్.డి.ఆర్. ఎఫ్. సిబ్బంది జిల్లాలో మూడు నెలల పాటు అందించిన సేవలకు ధన్యవాదాలు తెలిపారు. మూడు నెలల పాటు జిల్లాలో ఉండడంతో జిల్లా యంత్రాంగం ధైర్యంగా ఉందని, భారీ వర్షాలు సందర్భంగా చింతకానిలో వరద సమయంలో నదిలో చిక్కుకున్న సంఘటన సమయంలో ప్రజల ప్రాణాలు కాపాడడం జరిగిందని, అంతేకాకుండా ఎస్డిఆర్ఎఫ్ బృందం, ఆపద మిత్రులకు శిక్షణ అందించి ఆపద సమయంలో తీసుకోవాల్సిన మెళకువలు అందించి నిష్ణాతులు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్.డి.ఆర్.ఎఫ్. సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు చర్యలు...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- స్థానిక సంస్థల ఎన్నికలపై మీడియా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్లి



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, సెప్టెంబర్-30:** ఖమ్మం జిల్లాలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.
మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై మీడియా సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలను రెండు విడతలలో, గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతలలో నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమీషనర్ షెడ్యూల్ విడుదల చేసిందని, అదే ప్రకారం ఖమ్మం జిల్లాలో ఎన్నికలు జరుగుతాయని అన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనందున గ్రామీణ ప్రాంతాల్లో ఎం.సి.సి. కోడ్ అమలు కావడం జరుగుతుందని అన్నారు.
ఖమ్మం జిల్లాలో మొత్తం 20 మండలాల్లో 571 గ్రామ పంచాయతీలు, 5214 వార్డులు, 99 షెడ్యూల్డ్ ప్రాంతం గ్రామ పంచాయతీలు, 461 నాన్ షెడ్యూల్డ్ ప్రాంతం గ్రామ పంచాయతీలు, జిల్లా వ్యాప్తంగా 5214 గ్రామ పంచాయతీ పోలింగ్ స్టేషన్లు, 737 పోలింగ్ లోకేషన్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎం.సి.సి. కోడ్ అమలులో భాగంగా 20 ఎఫ్.ఎస్.టి, 16 ఎస్.ఎస్.టి. టీములను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.
జిల్లాలో 20 జెడ్పిటిసి స్థానాలకు 4 ఎస్టీ, 4 ఎస్సీ, 8 బీసీ, 4 అన్ రిజర్వ్ క్యాటగిరి కేటాయించామని, 283 ఎంపీటీసీ స్థానాల్లో 50 ఎస్టీ, 58 ఎస్సీ, 103 బీసి, 72 అన్ రిజర్వ్ క్యాటగిరి కేటాయించామని, 20 ఎంపీపీ స్థానాల్లో 5 ఎస్టీ , 4 ఎస్సీ, 8 బీసి, 3 అన్ రిజర్వ్, 571 గ్రామ పంచాయతీ స్థానాలకు 171 ఎస్టీ , 110 ఎస్సి, 190 బీసీ, 100 అన్ రిజర్వ్ క్యాటగిరిలో కేటాయించామని అన్నారు.
జులై 10 వరకు నమోదు అయిన ఓటర్ల వివరాల ప్రకారం పురుషులు 3,88,243, మహిళలు 4,14,425, ఇతరులు 22 మంది కలిపి మొత్తం 8,02,690 మంది ఓటు వేసే అవకాశం ఉందని, ప్రతి విడతలో గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్ కు అనుగుణంగా నామినేషన్, పరిశీలన, పోలింగ్ తేదీలు నిర్ణయించామని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పంచాయతీ కార్యదర్శులు పరిశీలించి ఎన్నికల నిర్వహణకు అవసరమైన వసతులు ఉన్నాయో లేదో చెక్ చేస్తున్నారని, పోలింగ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా విధులు కేటాయిస్తామని అన్నారు. మండల కేంద్రాలలో నామినేషన్ స్వీకరణ కోసం అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. స్క్రూటినీ చేసిన తర్వాత అప్పీల్ కు అవకాశం కల్పించి డిస్పోజల్ కొరకు ఒక రోజు కేటాయించడం జరిగిందని, సోమవారం నుండి ఎం.సి.సి. అమలులోకి రావడం జరిగిందని, ఎన్నికల నియమావళి తప్పకుండా పాటించాలని, పోలీస్ బందోబస్తు కూడా తగినంతగా ఉన్నదని, ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.
అనంతరం మీడియా ప్రతినిధులు అడిగిన సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు.
ఈ మీడియా సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# CM రిలీఫ్ పండు చెక్కు అందజేత.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 30.**
లింగరాజుపల్లి గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ 60 వేల రూపాయల చెక్కును భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి చొరవతో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గంధమల్ల వెంకటేష్ %ం/శీ% నరసింహ గారికి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పారదర్శకంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ...

## పాత్రికేయుల సమావేశంలో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి వెల్లడి...

**సికె న్యూస్ ప్రతినిది** స్థానిక ఎన్నికలను జిల్లాలో ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు. స్థానిక ఎన్నికల షెడ్యూల్ వెలువడిన సందర్భంగా మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ వెలువరించిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి తక్షణమే అమలులోకి వచ్చిందని తెలిపారు. నోటిఫికేషన్ అక్టోబర్ 9 న వస్తుందని, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఫేజ్ %- ×% కు సంబంధించి అక్టోబర్ 9 వ తేదీ నుండి 11 వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరించడం జరుగుతుందని, 12వ తేదీన నామినేషన్ల పరిశీలన, అదే రోజు సాయంత్రం 5 గంటల తరువాత చెల్లుబాటు అయిన నామినేటెడ్ అభ్యర్థుల జాబిత విడుదల చేయడం జరుగుతుందన్నారు. అప్పీళ్ళకు అక్టోబర్ 13 చివరి తేదీ, అప్పీళ్ళ పరిష్కారణకు అక్టోబర్ 14 చివరి తేదీ, అభ్యర్థిత్వము ఉపసంహరణ చివరి తేదీ అక్టోబర్ 15, పోటీ చేయు అభ్యర్థుల జాబితా అక్టోబర్ 15 న ప్రచురించడం జరుగుతుందని, అక్టోబర్ 23 న మొదటి పోలింగ్ జరుగుతుందని తెలిపారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఫేజ్ %- ××% కు సంబంధించి అక్టోబర్ 13వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరించడం జరుగుతుందని, 16వ తేదీన నామినేషన్ల పరిశీలన, అదే రోజు సాయంత్రం 5 గంటల తరువాత చెల్లుబాటు అయిన నామినేటెడ్ అభ్యర్థుల జాబిత విడుదల చేయడం జరుగుతుందన్నారు. అప్పీళ్ళకు అక్టోబర్ 17 చివరి తేదీ, అప్పీళ్ళ పరిష్కారణకు అక్టోబర్ 18 చివరి తేదీ, అక్టోబర్ 23 న మొదటి పోలింగ్ జరుగుతుందని, అభ్యర్థిత్వము ఉపసంహరణ చివరి తేదీ అక్టోబర్ 19, పోటీ చేయు అభ్యర్థుల జాబితా అక్టోబర్ 19న ప్రచురించడం జరుగుతుందని, అక్టోబర్ 27 న రెండవ విడత పోలింగ్ జరుగుతుందని తెలిపారు.సర్పంచ్ ఫేజ్ %- ×% ఎన్నికలకు సంబంధించి అక్టోబర్ 17వ తేదీ నుండి 19వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరించడం జరుగుతుందని, 20 న నామినేషన్ల పరిశీలన, అదే రోజు సాయంత్రం 5 గంటల తరువాత చెల్లుబాటు అయిన నామినేటెడ్ అభ్యర్థుల జాబిత విడుదల చేయడం జరుగుతుందన్నారు. అప్పీళ్ళకు అక్టోబర్ 21 చివరి తేదీ, అప్పీళ్ళ పరిష్కారణకు అక్టోబర్ 22 చివరి తేదీ, అభ్యర్థిత్వము ఉపసంహరణ చివరి తేదీ అక్టోబర్ 23 పోటీ చేయు అభ్యర్థుల జాబితా అక్టోబర్ 23న ప్రచురించడం జరుగుతుందని, అక్టోబర్ 31న మొదటి పోలింగ్ జరుగుతుందని తెలిపారు. సర్పంచ్ ఫేజ్ ఫేజ్ %- ××% కు సంబంధించి అక్టోబర్ 21వ తేదీ నుండి 23వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరించడం జరుగుతుందని, 24వ తేదీన నామినేషన్ల పరిశీలన, అదే రోజు సాయంత్రం 5 గంటల తరువాత చెల్లుబాటు అయిన నామినేటెడ్ అభ్యర్థుల జాబిత విడుదల చేయడం జరుగుతుందన్నారు. అప్పీళ్ళకు అక్టోబర్ 25 చివరి తేదీ, అప్పీళ్ళ పరిష్కారణకు అక్టోబర్ 26 చివరి తేదీ, అభ్యర్థిత్వము ఉపసంహరణ చివరి తేదీ అక్టోబర్ 27, పోటీ చేయు అభ్యర్థుల జాబితా అక్టోబర్ 27న ప్రచురించడం జరుగుతుందని, నవంబర్ 4న రెండవ విడత పోలింగ్ జరుగుతుందని తెలిపారు. గత ఎన్నికలలో తమ సహకారం అందించిన విధంగానే ఈ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు తమ వంతు సహకారం అందించాలని పాత్రికేయులను కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణారెడ్డి, డీపీఓ సురేష్ మోహన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

## ప్రతి రోజూ ఈ చిన్న చిన్న అలవాట్లు.. మీ కంటిచూపును పెంచుతాయి

సర్వేంద్రియానాం నయనం ప్రధానం అన్నారు పెద్దలు..కళ్లు ఎంత ముఖ్యమో..వాటికి ఇవ్వాల్సిన ప్రాధాన్యతను మనోళ్లు ఇలా చెప్పారు. అవును..కంటిచూపు సరిగ్గా ఉంటేనేగా..మిగతామి అన్నీ.. అందుకే కళ్లను, కంటిచూపును కాపాడుకోవడం చాలా ముఖ్యం..ముఖ్యంగా మన కంటి వెనుక భాగంలోఉంటే చిన్న రెటీనాను కాపాడుకోవడం మరీముఖ్యం. దీంతోనే స్పష్టమైన దృష్టి మనకు లభిస్తుంది. అది లేకుండా మీకు ఇష్టమైన పుస్తకాన్ని చదవడం, మీ ఫోన్‌లో స్క్రోల్ చేయడం ,ముఖాలను గుర్తించడం వంటివి నిజంగా కష్టమే. మరీ రెటీనా కాపాడుకోవడం ఎలా?రోజూ మనం ఈ చిన్న చిన్న అలవాట్లను పాటించడం ద్వారా కంటిచూపును కాపాడుకోవచ్చంటున్నారు డాక్టర్లు.. అవేంటో చూద్దాం. సాధారణంగా రెటీనా ఉండే స్థితి, రెటీనా ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ద్వారా కంటిచూపును ఎలా మెరుగు చేసుకోవచ్చు..ప్రపంచ రెటీనా దినోత్సవం సందర్భంగా కంటి ఆరోగ్యం ప్రాముఖ్యతను స్పష్టం చేస్తున్నారు డాక్టర్లు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో జీవనశైలి మార్పుల కారణంగా డయాబెటిక్ రెటినోపతి ,మాక్యులర్ డీజెనరేషన్ వంటి రెటీనా కంటిసమస్యలు పెరుగుతున్నాయని అంటున్నారు. ఈ పరిస్థితినుంచి బయటపడాలంటే..క్రమం తప్పకుండా డైలేటెడ్ కంటి పరీక్షలు, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, రక్తంలో చక్కెర స్థాయిలను చెక్? చేసుకోవడం, జీవనశైలిని మార్చుకోవడం వంటివి రెటీనా ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కీలకం అంటున్నారు. రోజు ఇలా చేస్తే కంటిచూపును పొందే అవకాశం ఉందంటున్నారు.

**కంటి చూపు పెరగాలంటే.. ఇలా చేయండి**

రోజువారీ ఆహారంలో ఇవి ఉండాలి..విటమిన్ ఎ, సి, ఇ, జింక్, లుటిన్ ,జియాక్సంతిన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలి. ఇవి రెటీనాను రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తాయి.

ఆకుకూరలు, పండ్లు ,కూరగాయలు వంటి ఆహారాలు కళ్ళ మొత్తం పనితీరుకు సపోర్టు చేస్తాయి. కాబట్టి తప్పకుండా మన ఆహారంలో చేర్చాలి.

రెటీనాపై ఆక్సీకరణను తగ్గించే ఓ అలవాటు ధూమపానం.. దీనిని తప్పకుండా వదిలించుకోవాలి.

రక్తంలో చక్కెర , రక్తపోటు స్థాయిల మోతాదులో ఉండేలా చూసుకోవాలి. శరీర సాధారణ ఉష్ణోగ్రతను మెయింటెన్? చేయాలి.

కంటిని రక్షించే అద్దాలు ఉపయోగించాలి.

స్క్రీన్ సమయం తగ్గించాలి.తగినంత నిద్రపోవాలి.

20/20/20 నియమాన్ని పాటించడం.. ప్రతి 20 సెకన్లకు రెప్పవేయడం,20 మీటర్ల దూరంలో ఉన్న వస్తువులను చూడటం వంటివి చేస్తుండాలి.

పని చేస్తున్నప్పుడు కళ్ళు పొడిబారడం, కంటి ఒత్తిడిని నివారించడానికి ఇది చాలా ముఖ్యం.

**కంటికి గాయాలు కాకుండా జాగ్రత వహించాలి.**

ఇలా జాగ్రత్తలు పాటిస్తూ.. అప్పుడప్పుడు కంటి చెకప్ లు చేయించుకుంటూ ఏవైనా కంటి సమస్యలు తలెత్తే ముందే చికిత్స తీసుకుంటే మీ కంటిని ఆరోగ్యం ఉంచుకోవచ్చు. కంటిచూపును కాపాడుకోవచ్చు.

# ఎముకలు బలంగా ఉండాలంటే.. వీటిని తీసుకోవాలి!

వయసు మీద పడుతున్న కొద్దీ ఎముకలు సహజంగా బలహీనపడుతుంటాయి. దీంతో ఫ్రాక్చర్లు, ఆస్టియో పోరోసిస్, ఇతర సమస్యల బారిన పడే రిస్క్ పెరుగుతుంది. కానీ, వయసు పెరుగుతున్నా, వృద్ధాప్యంలోకి అడుగు పెట్టినా ఎముకలు దృఢంగా ఉండాలంటే అందుకు కొన్ని చర్యలు తీసుకోవాలి.

**క్యాల్షియం**

ఎముకలకు తగినంత క్యాల్షియం అందేలా చూసుకోవాలి. ఇందుకోసం క్యాల్షియం తగినంత ఉండే పదార్థాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. పాలు, పెరుగు, చీజ్, క్యాబేజీ, బ్రొకొలీ, నట్స్, సీడ్స్ తీసుకోవాలి. 50 ఏళ్లు దాటిన వారు రోజు మొత్తం మీద 1000 నుంచి 2000 మిల్లీ గ్రాముల క్యాల్షియం అందేలా చూసుకోవాలి. అది సాధ్యం కాకపోతే వైద్యుల సూచనతో క్యాల్షియం సప్లిమెంట్ తీసుకోవచ్చు.

**విటమిన్ డీ**

క్యాల్షియం మన ఎముకలకు సరిగ్గా పట్టాలంటే అందుకు విటమిన్ డీ లోటు ఉండకూడదు. సూర్యోదయం, సూర్యాస్తమయం సమయాల్లో సూర్యరశ్మి పడేలా చూసుకుంటే మన శరీరంలో విటమిన్ డీ తయారవుతుంది. చేపలు, గుడ్డు పచ్చసొన, డైరీ ఉత్పత్తుల్లోనూ విటమిన్ డీ ఉంటుంది.

**వ్యాయామాలు**

రోజువారీగా శారీరక వ్యాయామాలు చేయాల్సి ఉంటుంది. అప్పుడే ఎముకలు బలంగా ఉంటాయి. నడక, జాగింగ్, డ్యాన్స్, బరువులు ఎత్తడం వంటి వన్నీ ఎముకల సామర్థ్యాన్ని పెంచుతాయి. రన్నింగ్, బ్రిస్క్ వాక్ కూడా చేసుకోవచ్చు.

**వీటికి దూరం**

పొగతాగే అలవాటు, మద్యపాన సేవనం కూడా ఎముకల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. పొగతాగడం ఎముకల సాంద్రతను తగ్గిస్తుంది. మన శరీరం క్యాల్షియంను గ్రహించే సామర్థ్యాన్ని మద్యపానం దెబ్బతీస్తుంది.

**పరీక్షలు**

ఎముకల సాంద్రత ఏ మేరకు ఉందో చెప్పే బోన్ డెన్సిటీ టెస్టింగ్ చేయించుకోవాల్సి రావచ్చు. ఎక్స్ రే, స్కాన్ కూడా తీసుకోవాల్సి ఉంటుంది. దీని ద్వారా నష్టం జరగకముందే నివారణ చర్యలు తీసుకోవచ్చు.



# ఈ అలవాట్లు ఉంటే.. మీకు కచ్చితంగా షుగర్ వస్తుంది



ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు.. ఈ ఆధునికి యుగంలో మన ఆహారపు అలవాట్లు మనకు చాలా రోగాలను తెచ్చిపెడుతున్నాయి. అందులో ఎక్కువ మందికి డయాబెటిస్? సమస్య. చాలా మంది డయాబెటిస్ సమస్యతో బాధ పడుతున్నారు. అటువంటి వాళ్లు ఆహారం విషయంలో ఎంత జాగ్రత్తగా ఉంటే మంచిది. ఎంత జాగ్రత్తగా ఉంటే ఆరోగ్యం అంత బాగుంటుంది. నిజంగా మనం తీసుకునే ఆహారాన్ని బట్టి మన ఆరోగ్యం మన మొత్తం ఆరోగ్యం మరియు శ్రేయస్సులో ఆహారపు అలవాట్లు కీలక పాత్ర పోషిస్తాయి. ప్రతి ఒక్కరి ఆహార అవసరాలు మరియు ప్రాధాన్యతలు భిన్నంగా ఉంటాయి ..మధుమేహం అదుపులో ఉండాలంటే పాటించవలసిన ఆహార నియమాలను ఇప్పుడు చూద్దాం. . .

**అధిక చక్కెర ఎంత హాని తెలుసా**

చక్కెర అధికంగా ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల తృణధాన్యాలు, పండ్లు, కూరగాయలు వంటి ప్రయోజనకరమైన ఆహారాల వినియోగం తగ్గిపోతుంది. ఇవన్నీ శరీరానికి అవసరమైన కీలకమైన ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు, ఇతర ముఖ్యమైన పోషకాలకు ముఖ్యమైన మూలాలు. అధిక చక్కెర వినియోగం టైప్ 2 మధుమేహం పెరుగుతుంది.

**ప్రాసెస్ చేయబడిన కార్బోహైడ్రేట్లు**

కార్బోహైడ్రేడ్లు శక్తిని ఇస్తాయి. వీటిని తక్కువ నీటితో జీర్ణం చేసుకోవచ్చు. తెల్ల రొట్టె, తెల్ల బియ్యం పాస్తా శుద్ధి చేసిన ధాన్యాలు సులభంగా జీర్ణమవుతాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిని పెంచుతాయి.

**ఫైబర్ లేకపోవడం**

ఫైబర్ లేకపోవడం వల్ల, శరీరంలో అనేక రకాల సమస్యలు పెరుగుతాయి. ఎందుకంటే ఫైబర్ తగినంత మొత్తంలో తీసుకోకపోతే, ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలతో పాటు డయాబెటిక్ కూడా పెరుగుతుంది. తృణధాన్యాలు, పండ్లు, కూరగాయలు , చిక్కుడులో ఫైబర్ అధికంగా ఉంటుంది. డైటరీ ఫైబర్ లేని ఆహారం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థిరంగా ఉండదు, దీని వలన ఇన్సులిన్ సెన్సిటివిటీ పెరుగుతుంది . రక్తంలో చక్కెర స్థాయిలు ఫైబర్ ద్వారా బాగా నియంత్రించబడతాయి.

**అనారోగ్య కొవ్వులు**

కొవ్వు ఉన్న పదార్థాలు తీసుకోవడం వల్ల టైప్ 2 డయాబెటిస్ వృద్ధి చెందుతుంది. ప్రాసెస్ చేయబడిన , వేయించిన ఆహార పదార్థాలతో పాటు పాల ఉత్పత్తులలో అధిక కొవ్వు ఉంటుంది. వీటిని తీసుకోవం వల్ల ఊబకాయం పెరిగి.. ఇన్సులిన్ తగ్గుతుంది.

**అతిగా తినడం**

క్రమం తప్పకుండా అధికంగా తినడం వల్ల బరువు పెరుగుట మరియు ఊబకాయం ఏర్పడుతుంది., ఇది టైప్ 2 డయాబెటిస్‌కు ముఖ్యమైన ప్రమాద కారకాలు.

**భోజనం వేళలు పాటించకపోవడం**

భోజన వేళలు కూడా పాటించాలి. ఆహారపు అలవాట్లు మారితే రక్తంలో చక్కెర నియంత్రణను దెబ్బతీస్తుంది.

మీరు ఆకలితో అలమటిస్తున్న సందర్భంలో మానసిక కల్లోలం మరియు చికాకు కలిగించే వైఖరి చాలా సాధారణం. మీ శరీరంలో బ్లడ్ షుగర్ స్థాయి తక్కువగా ఉండటం వల్ల, మీరు త్వరగా చికాకు పడతారు. మీరు దీన్ని అలవాటు చేసుకుంటే లక్షణాలు తీవ్రమవుతాయి. మీరు మరింత ఒత్తిడికి గురవుతారు మరియు నిర్ణయాలు తీసుకోవడంలో ఇబ్బందులను ఎదుర్కొంటారు

**ఫాస్ట్ ఫుడ్స్**

ఫాస్ట్ ఫుడ్స్ తరచుగా తీసుకోవడం వల్ల బరువు పెరగడంతో పాటు , ఇన్సులిన్ తగ్గిపోతుంది. దీని వలన మధుమేహం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది, వీటిలో అనారోగ్యకరమైన కొవ్వులు, చక్కెరలు, సోడియం అధికంగా ఉంటాయి.

అధిక రక్తపోటుతో అధిక ముప్పు
పొగతాగడం, మద్యపానం అలవాట్లతోనూ నష్టమే
చురుకైన జీవనశైలితో సానుకూల ఫలితాలు



# గుండెకు ఇవి పెద్ద శత్రువులు!

కరోనరీ హార్ట్ డిసీజ్ అనేది గుండె పోటుకు ఎక్కువగా కారణమవుతుంది. నిజానికి గుండె జబ్బులకు కారణం అయ్యే వాటి నియంత్రణ మన చేతుల్లోనే ఉంటుంది. చాలా మంది దీనిపై శ్రద్ధ లేక గుండె జబ్బులు పెరిగిపోయేలా చేసుకుంటారు. ఎక్కువ మందిలో గుండె జబ్బులకు కారణమవుతున్న ఐదు రిస్క్ అంశాలను పరిశీలించినట్టయితే..

**అధిక రక్తపోటు**

గుండె జబ్బులకు అధిక రక్తపోటు అతిపెద్ద ముప్పు కాగలదు. హార్ట్ ఎటాక్ బాధితులకు చికిత్స చేసే వైద్యులు చెప్పేది ఇదే. ధమనుల ద్వారా రక్తం ప్రవహించే సమయంలో పడే ఒత్తిడే రక్తపోటు. అధిక రక్తపోటు ఉంటే అది గుండె పైనే కాదు, మూత్రపిండాలు, మెదడు, ఇతర అవయాలపైనా చూపుతుంది. వైద్యులు సూచించిన ఔషధాలు తీసుకుంటూ, జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ద్వారా రక్తపోటును అదుపులో పెట్టుకోవచ్చు.

**ఆహారం**

అనారోగ్యానికి దారితీసే ఆహారానికి దూరంగా ఉండాలి. అధిక చక్కెరలు, సోడియం కొలెస్ట్రాల్ ను పెంచుతాయి. ధమనుల గోడల్లో కొలెస్ట్రాల్ చేరిపోతుంది. రక్తనాళాల గోడలు కుచించుకుపోతాయి. దీంతో రక్త ప్రవాహం సాఫీగా సాగదు. ఫలితంగా హార్ట్ ఎటాక్ రిస్క్ పెరుగుతుంది.

**మద్యపానం**

రోజులో మూడు కంటే ఎక్కువ డ్రింక్ లు (ఆల్కహాల్/5 శాతం ఆల్కహాల్) తాగడం వల్ల కూడా హాని జరుగుతుంది. రక్తపోటు పెరుగుతుంది. దీనివల్ల గుండెపై ముప్పు పెరిగిపోతుంది. గుండె కండరాలపై ఒత్తిడి పడి గుండె జబ్బులకు కారణమవుతుంది.

**చలనం లేని జీవనం**

జీవనశైలి నిశ్చలంగా ఉండకూడదు. చురుగ్గా ఉండాలి. ఎలాంటి అనారోగ్యం లేకపోయినా సరే, శారీరక వ్యాయామం లోపించడం వల్ల గుండె జబ్బులకు దారితీస్తుంది. అధిక రక్తపోటు, మధుమేహం, చెడు కొలెస్ట్రాల్ సమస్యలు పలకరిస్తాయి.

**పొగతాగడం**

గుండెకు పొగతాడం కూడా ముప్పు తెచ్చి పెడుతుంది. సిగరెట్ లోని రసాయనాలు రక్తం మందమయ్యేలా చేస్తాయి. దీంతో క్లాట్స్ ఏర్పడతాయి. దీనివల్ల రక్త సరఫరా తగ్గుతుంది. దీంతో గుండె జబ్బుల రిస్క్ పెరిగిపోతుంది.

# పోటీని తట్టుకోవడానికి రాజా సాబ్ మాస్టర్ ప్లాన్



ఫ్యాన్స్ ఎవరైనా సరే సినిమా కోసం ఎంత వెయిట్ చేస్తారో, ఆ సినిమా టైమ్ లో వచ్చే ప్రమోషన్స్ కోసం కూడా అంతే వెయిట్ చేస్తుంటారు. దానిక్కారణం లేకపోలేదు. ప్రమోషన్స్ లో భాగంగా తమ ఫేవరెట్ నటీనటులను ఎక్కువ సేపు చూసే వీలుండటంతో పాటూ అప్పటివరకు తెలియని పలు విషయాలను కూడా ప్రమోషన్స్ లో భాగంగా వారు వెల్లడిస్తూ ఉంటారు.

**ప్రమోషన్సే కీలకం**

అందుకే రిలీజ్ కోసం ఎదురుచూసినట్టే ప్రమోషన్స్ కోసం కూడా వెయిట్ చేస్తూ ఉంటారు. పైగా ప్రమోషన్స్ అనేవి సినిమా ఓపెనింగ్స్ లో కీలక పాత్ర పోషిస్తాయి. సినిమాకు సరైన ప్రమోషన్స్ లేకపోతే హిట్ సినిమాలు యావరేజ్ గానే మిగిలిపోతుంటాయి. ఎన్నో యావరేజ్ సినిమాలు సైతం ప్రమోషన్స్ తో హిట్లు అయిన సందర్భాలున్నాయి. ఈ ఇయర్ సంక్రాంతికి వస్తున్నాం సినిమా ఆ రేంజ్ కలెక్షన్లను అందుకుందంటే దానిక్కారణం భారీ ప్రమోషన్స్ కూడా ఓ కారణం.

ప్రభాస్ కూడా తన నెక్ట్స్ మూవీని భారీగా ప్రమోట్ చేయడానికి రెడీ అవుతున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం మారుతి దర్శకత్వంలో ది రాజా సాబ్ సినిమా చేస్తున్న ప్రభాస్, ఆ సినిమాను వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా రిలీజ్ చేయనున్నారు.

**యూఎస్‌లో రాజా సాబ్ ప్రీ రిలీజ్ ఈవెంట్**

సినిమాను వీలైనంత త్వరగా పూర్తి చేసి ఆ తర్వాత ప్రమోషన్స్ కోసం స్పెషల్ ప్లాన్స్ చేయాలని టీమ్ ప్రణాళికలు వేస్తోంది. అందులో భాగంగానే రాజా సాబ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ ను డిసెంబర్ 20న యూ ఎస్ఎ లో చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నా రట. ప్రీ రిలీజ్ ఈవెంట్ యూఎస్‌లో చేస్తే సినిమాకు ఊహించని బజ్ రావడం ఖాయం. యూఎస్ లోనే కాకుండా చిత్ర యూనిట్ తో కలిసి పలు ప్రధాన నగరాల్లో కూడా ప్రభాస్ రాజాసాబ్ ను ప్రమోట్ చేయనున్నారట. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ భారీ బడ్జెట్ తో నిర్మిస్తోన్న రాజా సాబ్ జనవరి 9న సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుండగా, సంక్రాంతికి పోటీ భారీగా ఉంటుందని, ఆ భారీ పోటీని తట్టుకోవాలంటే వీలైనంత ఎక్కువగా సినిమాను ప్రమోట్ చేయాల్సిందేనని టీమ్ మొత్తం నిర్ణయించుకుని ఆ దిశగా ముందుకు వెళుతున్నట్టు తెలుస్తోంది. ఆ ప్లాన్ లో భాగంగానే ప్రీ రిలీజ్ ఈవెంట్ ను ఇండియాలో కాకుండా యూఎస్‌లో చేయాలని డిసైడ్ అయిందట చిత్ర బృందం.

## జాన్వీ కపూర్ జాతి ఆకర్షణ మీ హేరాత్‌ను ఆకర్షిస్తుంది



## ప్రతి లుక్‌ని ఎలా రాక్ చేయడం శ్రీముఖికి తెలుసు



## ‘బాహుబలి’కి మళ్లీ వందల కోట్లు సాధ్యమా?




ప్రభాస్, రాజమౌళి కాంబోలో రూపొంది వచ్చిన ‘బాహుబలి’ పదేళ్లు పూర్తి చేసుకుంది. పాన్ ఇండియా బాక్సాఫీస్ వద్ద బాహుబలి సృష్టించిన సంచలనం గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆ తర్వాత వచ్చిన బాహుబలి 2 సినిమా నమోదు చేసిన చాలా రికార్డ్‌లు ఇంకా కూడా పదిలంగానే ఉన్నాయి. అప్పటి వరకు ఏ ఇండియన్ సినిమా చూడని రికార్డ్‌లను బాహుబలి 2 చూసిన విషయం తెల్సిందే. బాహుబలి 1, బాహుబలి 2 సినిమాలు కలిసి వరల్డ్ బాక్సాఫీస్ వద్ద దాదాపుగా రూ.2500 కోట్లు నమోదు చేసి ఉంటాయి అనేది తెలిసిందే. బాక్సాఫీస్‌ను షేక్ చేసిన బాహుబలి మళ్లీ వస్తే ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అయితే బాహుబలి 1 లేదా బాహుబలి 2 రీ రిలీజ్ అయితే జనాలు పెద్దగా పట్టించుకోకపోవచ్చు. కానీ ఈసారి బాహుబలి ది ఎపిక్ అంటూ ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే.

**బాహుబలి ది ఎపిక్ రిలీజ్**

ఈ మధ్య కాలంలో రీ రిలీజ్‌లకే భారీ వసూళ్లు నమోదు అవుతున్నాయి. అలాంటిది రాజమౌళి సినిమా, అది కూడా రెండు పార్ట్‌లు కలిపి ఒకే పార్ట్‌గా రాబోతున్న నేపథ్యంలో అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉండటం ఖాయం అంటూ అభిమానులు నమ్మకంగా ఉన్నారు. ప్రభాస్ అభిమానులు ఈ సినిమా కోసం చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. దాదాపు ఆరు గంటల సినిమాను మూడు గంటలకు కుదించడం ద్వారా మరింతగా బాగుంటుందని కొందరు నమ్ముతున్నారు. కొందరు మాత్రం తెలిసిన కథే కనుక కొత్తగా చూడ్డానికి ఏముందని అంటున్నారు. ప్రభాస్ అభిమానులు మాత్రం బాహుబలి సినిమాను మళ్లీ చూడటం కోసం అడ్వాన్స్ బుకింగ్స్ కోసం ఎదురు చూస్తున్నారు. బాహుబలి గతంలో మాదిరిగా వందల కోట్ల వసూళ్లు సాధించడం సాధ్యమేనా అంటూ అంతా ఆసక్తిగా చర్చించుకుంటూ ఉండగా సోషల్ మీడియాలో ఈ టాపిక్ వైరల్ అవుతోంది.

**ప్రభాస్, రాజమౌళి సినిమా**

ప్రభాస్‌పై అభిమానం, రాజమౌళి సినిమాలంటే పిచ్చి ఉన్న వారు ఖచ్చితంగా బాహుబలిని మళ్లీ చూసేందుకు థియేటర్ బాట పట్టడం ఖాయం. ఇప్పటికే పదుల సార్లు టీవీల్లో, అంతకు మించి ఎక్కువ సార్లు ఓటీటీలో చూసిన ప్రేక్షకులు థియేటర్‌కి బాహుబలిని మళ్లీ చూసేందుకు రెడీగా ఉన్నారా అంటే అనుమానమే అన్నట్లుగా కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ప్రభాస్ అభిమానులు, కొందరు సినీ అభిమానులు భావిస్తున్నట్లుగా బాహుబలి మళ్లీ వందల కోట్ల వసూళ్లను చూడటం అంత ఈజీ కాదు అనిపిస్తుంది. అయితే రాజమౌళి దృష్టి పెట్టి స్పెషల్ ఎడిట్ చేయించి, కొత్త సీన్స్ ఏమైనా యాడ్ చేయిస్తే ఖచ్చితంగా వందల కోట్ల నెంబర్స్‌ను మనం చూడటం పెద్ద కష్టం కాకపోవచ్చు అని పలువురు ప్రభాస్ అభిమానులు నమ్మకంను వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి బాహుబలి ది ఎపిక్ ఏం చేస్తుందా అనే ఆసక్తి అందరిలోనూ ఉంది.

**ప్రభాస్, అనుష్క మీడియా ముందుకు**

బాహుబలి ది ఎపిక్ సినిమాను అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. ప్రముఖ పంపిణీదారులు ఈ సినిమాను పంపిణీ చేసేందుకు ఆసక్తిగా ఉన్నారు. అంతే కాకుండా డైరెక్ట్ సినిమాను చేసినట్లుగా అత్యధిక థియేటర్‌లలో స్క్రీనింగ్ చేయించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా అత్యధిక వసూళ్లు సాధించేందుకు చేయవల్సిన కార్యక్రమాలు అన్నీ చేస్తున్నారు. విడుదలకు వారం ముందు ప్రభాస్, అనుష్క, తమన్నా, రాజమౌళి, కీరవాణి ఇలా అందరూ మీడియా ముందుకు వచ్చి సినిమా గురించి మాట్లాడటం ద్వారా రిలీజ్ హైప్ పెంచే అవకాశాలు ఉన్నాయి. అదే రోజు వేరే సినిమాలు ఉన్నా బాహుబలి దెబ్బకు ఆ ఆసినిమాను తప్పించే అవకాశాలు ఉన్నాయని వార్తలు వస్తున్నాయి. ఒకవేళ ఆ సినిమా విడుదల అయినా కూడా ఎలాంటి ఇబ్బంది లేదు అనేది బాహుబలి అభిమానుల మాట.